ANN తెలుగు
Follow: @mahaadaily
30-11-2025
# మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 341 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్



## పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్

- 70 ఏళ్లు వచ్చినా సీఎంవి కాలేవు
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలి
- పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్

02



## కేసీఆర్ దీక్ష సంగతి నిమ్మరసానికి తెలుసు

- బీఆర్ఎస్ 'దీక్ష దివస్'పై మంత్రి సీతక్క ఫైర్

02



## రేపటినుంచి కుర్చీ లొల్లి ఉండదు

- సీఎం మార్పు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలే
- 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం: సీఎం సిద్ధు
- హైకమాండ్ ఏం చెప్పినా.. దాన్నే అనుసరిస్తాం: డీకే శివకుమార్

02



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

## సీఎం రేవంత్.. రెండేళ్లు

తెలంగాణ కాంగ్రెస్ లో డిసెంబర్ మాసం సంచలనాలకు వేదిక కాబోతున్నది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి రెండేళ్ళు అవుతుండగా, పాలనలో తనదైన ముద్ర వేశారు. పార్టీకి రాజకీయ విజయాలు అందించారు. అయితే రెండేళ్ళుగా ఢిల్లీ హైకమాండ్ తీసుకున్న నిర్ణయాలు.. ఆయనకు అడుగడుగునా ఆటంకాలు కలిగించేలా ఉన్నాయనే చర్చ ఉన్నది. ఆటంకాలు ఎన్ని ఎదురైనా మొండిగా దూసుకెళ్ళి.. విజయం సాధించడమే రేవంత్ నైజం. ఎమ్మెల్సీలు ఎంపిక, కేబినెట్ విస్తరణ, పీసీసీ కమిటీ, డీసీసీలు అన్నింటా సీఎంకు దక్కిన గౌరవం.. హైకమాండ్ కు ఇచ్చిన ప్రాధాన్యం చూస్తే చెప్పుకోలేని పరిస్థితి ఉన్నది. దీనివల్ల పార్టీకి కలిగే ప్రయోజనాలపై చర్చ జరుగుతున్నది. గాలి ఎలా ఉన్నా దాని దిశమార్చే శక్తి తనకున్నదని సీఎం రేవంత జూబ్లీహిల్స్ విజయం ద్వారా చాటి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలు చోటుచేసుకునే వాతావరణం కనబడుతోంది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో

# పీసీసీ చీఫ్‌గా శ్రీధర్ బాబు?



## డిసెంబర్‌లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ

- భారీ మార్పులు ఖాయమన్న ప్రచారం.. ఏఐసీసీ ప్రధానకార్యదర్శులుగా పొన్నం, కోమటిరెడ్డి?
- బీసీలు ఇద్దరు ఔట్.. ముగ్గురు ఇన్.. మంత్రివర్గంలోకి మహేష్ గౌడ్ ఖాయం
- బీసీ కోటాలో ఆది శ్రీనివాస్, విజయశాంతిలకు ఛాన్స్ దక్కవచ్చని ప్రచారం
- వెంకటరెడ్డి స్థానంలో రాజగోపాల్ రెడ్డి.. మల్ రెడ్డి రంగారెడ్డికి లైన్ క్లియర్
- పీసీసీ చీఫ్ తో పాటు శ్రీధర్ బాబుకు హోంమంత్రి దక్కుతుందని ప్రచారం
- సీనియర్ మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు

**హైదరాబాద్ -మహా**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంలో, పార్టీలో పూర్తి పునర్వ్యవస్థీకరణ దిశగా హైకమాండ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరిపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా హైకమాండ్ పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసుకుని ఆయన స్థానంలో అందరివాడిగా పేరున్న మంత్రి శ్రీధర్ బాబును నియమించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుని సీనియర్ నేత శ్రీధర్ బాబు వైపు సీఎం మొగ్గు చూపుతుండగా, హైకమాండ్ కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తాను మంత్రి పదవి నుండి తప్పుకోవాలంటే పీసీసీ చీఫ్ ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అయితే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఏఐసీసీ ప్రధానకార్యదర్శిగా నియమించవచ్చని ప్రచారం జరుగుతోంది.

మిగతా 2లో



ముగిసిన పంచాయతీ ఎన్నికల

## తొలి విడత నామినేషన్‌లు

- సర్పంచ్ స్థానాలకు 8,198 నామినేషన్‌లు
- 11,502 వార్డు మెంబర్ నామినేషన్‌లు

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. సాయంత్రం వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో సర్పంచ్ స్థానాలకు 4,901 నామినేషన్లు దాఖలవగా, రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9,643 నామినేషన్ల దాఖలయ్యాయి. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8,198 నామినేషన్లు, 11,502 వార్డు

మిగతా 2లో

## గల్లీలో దోస్తీ.. ఢిల్లీలో కుస్తీ

సిద్ధాంతాలకు తిలోదకాలు..

### గెలుపే బంధువు!

- పగలు పార్టీల ఫైటింగ్.. రాత్రిపూట సీట్ల సెట్టింగ్!
- జెండా పక్కన పెట్టి.. అజెండా మార్చేశారు.
- సంప్రదింపులు.. బుజ్జగింపులు.. సెటిల్మెంట్లు.
- గ్రామాల్లో నయా దందా!

**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు సిద్ధాంతాలు, పార్టీ జెండాలు, నాయకుల పిలుపులే శిరోధార్యంగా ఉండే గ్రామ రాజకీయాలు.. నేడు పూర్తిగా వ్యాపారమయంగా, అవసరార్ధ రాజకీయాలుగా రూపాంతరం చెందాయి. రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునే బద్ధ శత్రువులైన పార్టీలు, గ్రామ పొలిమేరల్లోకి వచ్చే సరికి మిత్రులుగా మారిపోతున్నారు. "నువ్వా నేనా" అంటూ అసెంబ్లీ వేదికగా సవాళ్లు విసురుకునే పార్టీల క్యాడర్, గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో మాత్రం "నువ్వు సర్పంచ్.. నేను ఉప సర్పంచ్" అంటూ వాటాలు వేసుకుంటున్నారు.

మిగతా 2లో


## చావు అంచుల నుండి సెల్ఫీ వేడుకోలు

### అన్నా.. ఈ నష్టాలను ఎవరూ పూడ్చలేరు!

- కన్నీటి సాగు.. కౌలు రైతు విషాదాంతం
- 15 లక్షల అప్పుల్లో కూరుకుపోయిన యువ రైతు వీరన్న
- "కౌలు కట్టలేని వాళ్లను ఆదుకోండి" అంటూ రైతు గుండెకోత
- చావుకు ఎదురెళ్లి.. రైతుల కష్టాలను ఏకరువు పెట్టిన నేలకొండపల్లి రైతు

**నేలకొండపల్లి, మహా:** పచ్చని పొలాల్లో పది మందికి అన్నం పెట్టాల్సిన రైతన్న, అప్పుల ఊబిలో కూరుకుపోయి చావును శరణు కోరడం తెలంగాణ వ్యవసాయ రంగాన్ని కుదిపేసే విషాద ఘటనగా మారింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శంకరగిరితండాలో చోటుచేసుకున్న ఈ ఘటన ప్రతి ఒక్కరి గుండెలను పిండేస్తోంది. కేవలం 27 ఏళ్ల వయసున్న ఓ యువ కౌలు రైతు, వ్యవసాయంలో వచ్చిన నష్టాలను భరించలేక, పురుగుల మందు తాగుతూ తీసుకున్న సెల్ఫీ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో

మిగతా 3లో




## ఐబొమ్మ.. ఇంటర్నెట్ బొమ్మ!

- ఐబొమ్మ పేరు వెనుక రహస్యం చెప్పిన రవి
- టెలిగ్రామ్ నుంచి పైరసీ అప్‌లోడ్‌లు చేసినట్లు ఒప్పుకోలు

**హైదరాబాద్, మహా:** పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐబొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐబొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది.

మిగతా 2లో

## గోడకు వేలాడదీసిన తుపాకీ సైలెంట్‌గా ఉంటది

నాయకుడు ఎప్పటికైనా నాయకుడే.. కేసీఆర్ బయటకు రాకపోవడంపై కేటీఆర్ స్పందన



**మహా:** మాజీ ముఖ్యమంత్రి, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదని కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారని, గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అప్పుడు అసలు విషయం తెలుస్తుందని అన్నారు. తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే చోట తిరిగి తెలంగాణ తల్లిని పెట్టే బాధ్యత తమదే అన్నారు.

## తెలంగాణ పవర్ ప్లాన్ 2047

విద్యుత్ అవసరాలు తీర్చేందుకు పక్కా ప్రణాళికలు



- '44,000 ఎండబ్ల్యూ గ్రీన్ ఎనర్జీ, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం
- రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ కోతలు లేని సరఫరానే పునాది
- ఉత్పత్తి రంగాలు, ఆర్థిక వృద్ధి కోసం విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత
- లాభాపేక్ష లేకుండా, చౌక విద్యుత్ కోసం సొంత పెట్టుబడి ఆలోచన: భట్టి
- రాష్ట్ర విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్, మహా:** ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో రాష్ట్ర విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో భవిష్యత్ విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

మిగతా 2లో

Gold Jewellery
3%
V.A ONWARDS
manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
Diamonds
₹ 49,950/-
Onwards
E-F / VVS
General Bazar 9912010888 | Punjagutta 7893800555 | Kukatpally 8897387888 | Dilsukhnagar 6309111699 | Chandanagar 8712690020 | Suchitra Circle 8712690030

# రేపటి నుంచి కుర్చీ లొల్లి ఉండదు

## సీఎం మార్పు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలే..

### 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం: సీఎం సిద్ధు

### హైకమాండ్ ఏం చెప్పినా.. దాన్నే అనుసరిస్తాం: డీకే శివకుమార్

**కర్ణాటక, మహా:** కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. బీజేపీజేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**హైకమాండ్ ఏం చెప్పినా..**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

# గల్లీలో దోస్తీ.. ఢిల్లీలో కుస్తీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలంలో ప్రజాస్వామ్య విలువల కంటే.. తెరచాటు ఒప్పందాలు, చీకటి సెటిల్మెంట్లదే పైచేయిగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో పల్లె రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అయితే, ఈసారి ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా విచిత్రమైన పోకడలు, అనూహ్యమైన పొత్తులు తెరపైకి వచ్చాయి. రాష్ట్రంలో అధికారం కోసం హోరాహోరీగా తలపడే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు.. క్షేత్రస్థాయిలో మాత్రం తమ స్వలాభం కోసం సిద్ధాంతాలను పాతరేశాయి. గ్రామాల్లో తమ పట్టు నిలుపుకోవడమే ఏకైక లక్ష్యంగా నాయకులు విచక్షణా రహితంగా పొత్తులకు తెరలేపారు. కొన్ని చోట్ల కాంగ్రెస్‌బీజేపీ కలిసి పోటీ చేస్తుంటే, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్‌కాంగ్రెస్, ఇంకొన్ని చోట్ల కమ్యూనిస్టులుబీజేపీ ఇలా.. ఏ పార్టీ ఎవరితో కలసి నడుస్తుందో సామాన్య ఓటరుకు అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొంది. కేవలం ప్రత్యర్థి వర్గాన్ని ఓడించడమే లక్ష్యంగా, నిన్నటి వరకు బద్ధ శత్రువులుగా ఉన్నవారు నేడు మిత్రులుగా మారి నామినేషన్లు దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో "అడ్జస్ట్‌మెంట్ పాలిటిక్స్" తారాస్థాయికి చేరాయి. గ్రామ సర్పంచ్ పీఠం ఒక పార్టీకి దక్కితే, ఉప సర్పంచ్ పదవిని మరో పార్టీకి, వార్డు మెంబర్లను ఇంకో వర్గానికి పంచుకుంటూ ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలే తమ నాయకుడిని ఎన్నుకోవాలన్న కనీస స్పృహ లేకుండా, నాయకులే కూర్చుని పదవులను పంపకాలు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల బరిలో ప్రత్యర్థులు ఎవరూ లేకుండా చూసుకునేందుకు సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తున్నారు. నామినేషన్ వేయడానికి సిద్ధమైన ఇతర అభ్యర్థులను మొదట సంప్రదింపుల పేరుతో పిలిపించి, ఆపై బుజ్జగింపులతో మెత్తబరిచి, అప్పటికీ వినకపోతే బెదిరింపులు లేదా భారీ ఎత్తున నగదు ఎరగా చూపి "సెటిల్మెంట్లు" చేస్తున్నారు. ఈ తతంగమంతా బహిరంగ రహస్యంగానే సాగుతోంది. మరో ఆసక్తికరమైన, ఆందోళనకరమైన అంశం ఏమిటంటే.. ఆర్థిక బలం లేని పార్టీలతో లేదా బలహీనంగా ఉన్న వర్గాలతో ప్రధాన పార్టీల నాయకులు రూపాయి తరహాలో ప్యాకేజీ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. చాటుమాటుగా జరిగే ఈ ఒప్పందాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. నామినేషన్ ఉపసంహరణకు ఇంత రేటు, పోటీ నుంచి తప్పుకుంటే ఇంత ప్యాకేజీ అంటూ బహిరంగంగానే బేరసారాలు సాగుతున్నాయి. ప్రజాసేవ కోసం కాకుండా, పదవిని అడ్డం పెట్టుకుని భవిష్యత్తులో సంపాదించుకోవచ్చన్న దురాశతోనే ఈ స్థాయిలో పెట్టుబడి పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గెలుపే ధ్యేయంగా సాగుతున్న ఈ అనైతిక పొత్తుల పర్వంలో నిజమైన కార్యకర్తలు, పార్టీనే నమ్ముకున్న సామాన్యులు అయోమయానికి గురవుతున్నారు. అయితే, ఈ "సెటిల్మెంట్" రాజకీయాలు అన్ని చోట్లా సజావుగా సాగడం లేదు. కొన్ని గ్రామాల్లో బలమైన నాయకులను, లేదా పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టి పొత్తుల పేరుతో టిక్కెట్లు నిరాకరించడంతో అసమ్మతి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. తమను సంప్రదించకుండానే ప్రత్యర్థి పార్టీతో చేతులు కలపడాన్ని జీర్ణించుకోలేని రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసి పోటీకి సై అంటున్నారు. "మాకు అన్యాయం జరిగింది, బరిలో దిగి తేల్చుకుంటాం" అంటూ అధిష్టానాల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఇలాంటి వారిని బుజ్జగించడానికి రాష్ట్రస్థాయి నాయకులు రంగంలోకి దిగినా ఫలితం శూన్యంగానే కనిపిస్తోంది. మొత్తానికి ఈ స్థానిక ఎన్నికలు సిద్ధాంతాలకు, స్వార్థానికి మధ్య జరుగుతున్న పోరాటంగా మారాయి. ప్రజాస్వామ్యానికి పునాది అయిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇలాంటి అనైతిక పొత్తులు, ధన ప్రవాహం, బలవంతపు ఏకగ్రీవాలు భవిష్యత్ రాజకీయాలకు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# పీసీసీ చీఫ్‌గా శ్రీధర్ బాబు?

(మొదటిపేజీ తరువాయి)

- కేబినెట్ లో ఐదుగురు మంత్రులను తొలగించడంతో పాటు శాఖల్లోనూ భారీ మార్పులు చేయవచ్చని ప్రచారం జరుగుతోంది. పొన్నం ప్రభాకర్ స్థానంలో మహేష్ గౌడ్ కు బెర్త్ ఖాయమని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, పొన్నం ప్రభాకర్ ను ఏఐసీసీలోకి తీసుకోవడంతో పాటు కీలక రాష్ట్ర బాధ్యతలు అప్పగించే అవకాశముందని తెలుస్తోంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానంలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమన్న చర్చ ఉంది. కరీంనగర్ నుండి ఆదిశ్రీనివాస్ కు బెర్త్ ఖాయంగా కనబడుతోంది. కొండా సురేఖ స్థానంలో విజయశాంతికి బెర్త్ దక్కే అవకాశాలున్నాయి.
- ప్రస్తుతం ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబుకు పీసీసీ చీఫ్ తో పాటు హోంశాఖ కూడా అప్పగించవచ్చని చెబుతున్నారు.
- రంగారెడ్డి జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి తొలిసారి బెర్త్ దక్కవచ్చని తెలుస్తోంది.
- గుజరాత్ తరహాలో మంత్రులందరితో రాజీనామా చేయించి పునర్వ్యవస్థీకరించడం లేదా తొలగించబోయే మంత్రుల రాజీనామాలు తీసుకుని మొత్తం శాఖల ప్రక్షాళన చేయడం వంటివి చేసే అవకాశముందని ప్రచారముంది.
- 2028 డిసెంబర్ లక్ష్యంగా పార్టీకి ఎదురుకానున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకుని రెండో టర్మ్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది.
- పీసీసీ చీఫ్ నియామకం తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్లు, నూతన కార్యవర్గమంతా ఒకేసారి నియమించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ పవర్ ప్లాన్ 2047

(మొదటిపేజీ తరువాయి)

2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల (సుమారు 250 లక్షల కోట్ల రూపాయలు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీనికి అనుగుణంగా విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని ఆయన పిలుపునిచ్చారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, రాష్ట్రంలో ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందడం అత్యవసరం. మూసీ నది ప్రక్షాళన, భవిష్యత్ నగరాల నిర్మాణం, భారీ అంతర్జాతీయ పెట్టుబడులు, సమాచార కేంద్రాల (డేటా సెంటర్ల) ఏర్పాటు వంటి ప్రణాళికలతో హైదరాబాద్ నగరం ప్రపంచ కేంద్రంగా (గ్లోబల్ హబ్‌గా) రూపాంతరం చెందుతోందని, దీనికి అనుగుణంగా 2047 నాటికి లక్ష మెగావాట్ల (దాదాపు 1,39,310 ఎండబ్ల్యూ) విద్యుత్ అవసరమని అంచనా వేశారు. విద్యుత్ ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, సేవా రంగ విస్తరణ, వ్యవసాయ రంగ బలోపేతం - ఇవన్నీ సాధించాలంటే నిరంతరాయంగా, నాణ్యమైన, తగినంత విద్యుత్ సరఫరానే పునాది అని ఆయన నొక్కి చెప్పారు. శక్తి (పవర్) లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, అన్ని రంగాలకూ విద్యుత్ ప్రాణవాయువు అని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో శక్తి (పవర్) డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ డిమాండ్‌లో ఏకంగా దాదాపు 10% (9.85%) వృద్ధి నమోదైందని ఉపముఖ్యమంత్రి తెలిపారు. 2014 నుంచి 201819 వరకు సగటు వార్షిక వృద్ధి రేటు 14.2% ఉండగా, రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో డిమాండ్ దాదాపు 3 రెట్లు పెరిగిందని వివరించారు. ఐటీ, సమాచార కేంద్రాలు, ఈవీ, హరిత ఉదజని (గ్రీన్ హైడ్రోజన్), పారిశ్రామిక కారిడార్ల వల్ల రాబోయే 10-15 ఏళ్లలో మరింత వేగంగా పెరిగే అవకాశం ఉంది. ఈ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, 2047 వరకు తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరడానికి వీలుగా, విద్యుత్ రంగంలో ఇప్పటి నుంచే 1520 ఏళ్ల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అన్నారు. కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) కేవలం 5-6% వృద్ధి మాత్రమే అంచనా వేయగా, రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ సమయ అభివృద్ధి (రియల్ టైమ్ డెవలప్‌మెంట్స్) ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 8.5% నుంచి 9% వార్షిక వృద్ధిని అంచనా వేసింది. అయితే, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం ప్రకారం 10% వార్షిక వృద్ధి అవసరమని, దీనిని సాధించడానికి ప్రభుత్వం దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త విద్యుత్ కేంద్రాలు వంటి చర్యలు చేపడుతుందని తెలిపారు.

గత పదేళ్ల పాలనలో హరిత శక్తి నిల్వ (గ్రీన్ ఎనర్జీ స్టోరేజీ) వ్యవస్థపై ఎలాంటి ప్రణాళికలు చేయకపోవడం పెద్ద లోపమని ఉపముఖ్యమంత్రి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో శక్తి నిల్వ (ఎనర్జీ స్టోరేజ్) సామర్థ్యం సున్నా (0 ఎండబ్ల్యూ) గా ఉంది. విద్యుత్‌ను బ్యాటరీ శక్తి నిల్వ వ్యవస్థ (బీఈఎస్ఎస్), పంప్డ్ స్టోరేజ్ లలో అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. ఈ నిల్వ సౌకర్యం లేకపోతే భవిష్యత్తులో భారీ నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. అంతే కాకుండా, హరిత శక్తి (సౌర, పవన, జల విద్యుత్) వాటాను గణనీయంగా పెంచడం ద్వారా మాత్రమే ఈ భారీ డిమాండ్‌ను స్థిరంగా తీర్చగలమని చెప్పారు. 2030 నాటికి మొత్తం విద్యుత్తులో 50% శిలాజం (ఫాసిల్) కాని (పునరుత్పాదక) వనరుల నుంచి రావాలనే పారిస్ ఒప్పందం బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. తెలంగాణకు దేశంలోనే అత్యధికంగా సుమారు 24,783 మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యం అవసరం ఉండగా, ప్రస్తుత రాష్ట్ర సౌర శక్తి సామర్థ్యం కేవలం 707-800 మెగావాట్లు మాత్రమే ఉంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, చౌక విద్యుత్ కోసం, దీర్ఘకాలికంగా రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు, విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) బదులు సొంత పెట్టుబడి ద్వారానే సౌర శక్తి సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని వివరించారు.

ప్రస్తుత సామర్థ్యం, భవిష్యత్ అవసరాల దృష్ట్యా రాష్ట్రం తీవ్రమైన విద్యుత్ కొరత వైపు పయనిస్తోందని గణాంకాలతో విక్రమార్క తెలియజేశారు. 202526 నాటికి 780 MW లోటు మొదలై, 203435 నాటికి 27,121 MW భారీ కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. ఉష్ణ (థర్మల్), సౌర, శక్తి నిల్వ, పవన రంగాల్లో భారీ లోటు ఏర్పడనుందని తెలిపారు. ఉదాహరణకు, శక్తి నిల్వలో 100% లోటు (3,973 ఎండబ్ల్యూ నుంచి 8,583 ఎండబ్ల్యూ వరకు) ఉంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కావాలంటే, 203435 నాటికి కనీసం 43,918 మెగావాట్ల అదనపు హరిత శక్తి సామర్థ్యం జోడించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో, హరిత శక్తితో పాటు గ్రిడ్ స్థిరత్వం కోసం ఎంత ఉష్ణ శక్తి (థర్మల్ పవర్) అవసరమో దాన్ని కూడా శాస్త్రీయంగా ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో పరిశ్రమలు స్థాపించడానికి అత్యంత ముఖ్యమైనవి - నీరు, విద్యుత్ (శక్తి), శాంతి భద్రతలు - ఇవి ఇక్కడ పుష్కలంగా లభిస్తున్నాయని, రాష్ట్ర ప్రగతిని అడ్డుకునే విధంగా కాకుండా, రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గం (క్యాబినెట్) పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సుదీర్ఘకాలిక, స్పష్టమైన, పారదర్శకమైన ప్రణాళిక లేకపోతే లక్ష్యాలను అందుకోలేమని, తెలంగాణను భారతదేశ వృద్ధి యంత్రంగా (గ్రోత్ ఇంజన్) సిద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రదర్శనను ముగించారు.

## ముగిసిన పంచాయతీ ఎన్నికల

# తొలి విడత నామినేషన్‌లు

(మొదటిపేజీ తరువాయి)

మెంబర్ నామినేషన్లు దాఖలయ్యాయి. ఆదివారం నామినేషన్ల పరిశీలన చేపట్టి, చెల్లుబాటు అయిన నామినేషన్ల జాబితాను విడుదల చేయనున్నారు. సోమవారం నుంచి అప్పీళ్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. డిసెంబరు 2న వచ్చిన అప్పీళ్లపై పరిష్కారం చేపట్టనున్నారు. డిసెంబరు 3న నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. అదే రోజు పోటీలో మిగిలిన అభ్యర్థుల తుది జాబితా వెల్లడికానుంది. వచ్చే నెల డిసెంబర్ 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

**నేటి నుంచి రెండో దశ**

మొదటి దశ నామినేషన్ ప్రక్రియ ముగియడంతో, రెండో విడత ఎన్నికల నామినేషన్లు నేటి నుంచి డిసెంబర్ 2 వరకు స్వీకరించనున్నారు. రెండో దశలో మొత్తం 193 మండలాల పరిధిలోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికల రెండు దశల్లోనూ పెద్ద ఎత్తున పోటీ నెలకొనే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టార్

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు

### దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలి

### పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు.

**ఊరుకునేది లేదు.. వెంటనే క్షమాపణ చెప్పు..**

పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకుల ది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

# ఐబొమ్మ.. ఇంటర్నెట్ బొమ్మ!

(మొదటిపేజీ తరువాయి)

పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐబొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు. బొమ్మ రవి రెండో విడత కస్టడీ శనివారంతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరు పరిచారు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్

- విదేశీ విద్యకు బీసీ స్టడీ సర్కిల్ కొత్త అడుగు..
- స్కాలర్‌షిప్‌లు, ఐఈఎల్టీఎస్ శిక్షణ కోసం దరఖాస్తులు ప్రారంభం

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ, ఇతర విద్యార్థులకు విదేశాలలో ఉన్న అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను మరియు అంతర్జాతీయ స్కాలర్‌షిప్పులు పొందడం లక్ష్యంగా తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించనుంది. ఈ విషయాన్ని బీసీ స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలను ఐఈఎల్టీఎస్ శిక్షణ తరగతులను ప్రారంభిస్తాయి. ఈ అవగాహన కార్యక్రమాలకు ఐఈఎల్టీఎస్ శిక్షణ తరగతులకు హాజరు కావడానికి ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫెషనల్ మరియు నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు 01. 12. 2025 నుండి 21. 12. 2025 తేదీ వరకు టి.జి.బి.సి. స్టడీ సర్కిల్ వెబ్సైట్ tgbcstudycircle.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం Ph.No.04024071178 నెంబర్‌ను సంప్రదించవచ్చని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# కేసీఆర్ దీక్ష సంగతి నిమ్మరసానికి తెలుసు

**బీఆర్ఎస్ 'దీక్ష దివస్'పై మంత్రి సీతక్క ఫైర్**

**హైదరాబాద్, మహా :** దీక్ష దివస్ పేరుతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసే డ్రామాలు చేస్తుందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజే నిర్వహించిన దీక్ష దివస్‌ను, ఇప్పుడు అధికారం పోయాక పది రోజుల పాటు నిర్వహించడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అధికార పార్టీని దూషించడం కోసమే దీక్ష దివస్ నిర్వహిస్తున్నారా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష సంగతి నిమ్మరసానికి తెలుసు అని ఎద్దేవ చేశారు. కరోనా చికిత్సను ఆరోగ్య శ్రీలో చేర్చాలన్న డిమాండ్‌తో ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షకు సంబంధించి నమోదైన కేసులో విచారణ నిమిత్తం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన అనంతరం, మీడియా ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తైందని, ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఎన్నో పనులు ప్రజల్లో నమ్మకాన్నిపెంచాయన్నారు. "బీఆర్ఎస్ అబద్ధాల పునాదులపై మా వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ తప్పుడు ప్రచారం చేస్తోంది. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టారు. అయినా వారి బుద్ధి మారలేదు" అని ఆమె విమర్శించారు.

సోషల్ మీడియాను సేవా వేదికగా ఉపయోగించాల్సిన చోట బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి వాడుకుంటోందని, మీడియా అనే ఫోర్త్ ఎస్టేట్‌ను బీఆర్ఎస్ సొంత ఎస్టేట్‌లా మార్చుకుని విషం చిమ్ముతుందని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం పోగానే ఫామ్‌హౌస్‌ల్లో ఉండే నేతలు ప్రజానాయకులు కాలేరని సీతక్క వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ దయతో ఏర్పడిన తెలంగాణలో బీఆర్ఎస్ అన్ని వర్గాలను వంచించిందని, యువతకు ఉద్యోగాలు లేక రైతులు అప్పుల బాధలో ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి నెలకొల్పిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ఆడబిడ్డల పొదుపు అయిన రూ.1500 కోట్ల అభయహస్తం నిధులను దోచుకున్నారని, రూ.3000 కోట్ల వడ్డీలను కూడా బీఆర్ఎస్ పాలకులు దోచుకున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు 4.5 లక్షలు మంజూరు చేయడం, 74 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేయడం, నాణ్యమైన ఇందిరమ్మ చీరలు పంపిణీ, ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, సన్న వరి బియ్యం బోనస్ వంటి ఎన్నో కార్యక్రమాలు తమ ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం స్థానిక ఎన్నికలను రెండు సంవత్సరాలు వాయిదా వేయాల్సి వచ్చిందని, 15వ ఆర్థిక సంఘం నిధులైన రూ.3000 కోట్లు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. మార్చి 31, 2026లో ఆర్థిక సంఘం గడువు ముగియనున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఎన్నికలు జరపకపోతే రాష్ట్రానికి నష్టం తప్పదని పేర్కొన్నారు. రిజర్వేషన్ పెంపుకోసం అవసరమైన అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని, కానీ బీజేపీ-బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయన్నారు. కులగణనలో బీఆర్ఎస్ పెద్దలు పాల్గొనకపోవడం దీనికి నిదర్శనం అని చెప్పారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పే బీజేపీ నాయకులు, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం దొంగ దీక్షలు చేస్తుండటం హాస్యాస్పదమన్నారు. రిజర్వేషన్ పెంపు బిల్లు ఢిల్లీలో పెండింగ్‌లో ఉంది. నిజంగా ప్రధాని మోదీ బీసీ అయితే వెంటనే నిర్ణయం తీసుకోవాలి అని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం ఆలస్యం చేస్తున్నందున, పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కేటాయిస్తామని ఆమె ప్రకటించారు.

## అణు రంగంలో కొత్త శకం

# మోదీ మాస్టర్ ప్లాన్

- 60 ఏళ్ల చట్టానికి మోదీ సర్కార్ స్వస్తి!
- ప్రైవేట్ చేతుల్లోకి భారత అణుశక్తి..
- అణు ఇంధన రంగంలో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్
- అణు రంగంలోకి ప్రైవేట్ పెట్టుబడులు.. పార్లమెంట్ లో కొత్త బిల్లు!



**హైదరాబాద్, మహా:** భారతదేశ ఇంధన రంగ చరిత్రలోనే అత్యంత కీలకమైన మరియు సాహసోపేతమైన నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశ భద్రత దృష్ట్యా అత్యంత సున్నితమైనదిగా భావించే, దశాబ్దాలుగా కేవలం ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉన్న 'అణుశక్తి' రంగాన్ని ప్రైవేట్ రంగానికి తెరిచేందుకు కేంద్రం సిద్ధమైంది. దేశ భవిష్యత్తు విద్యుత్ అవసరాలు, కార్బన్ ఉద్గారాల తగ్గింపు లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయంతో ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. దేశ రక్షణ, భద్రతలతో ముడిపడి ఉన్న కారణంగా ఇన్నాళ్లూ అత్యంత రహస్యంగా, కేవలం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటూ వచ్చిన అణుశక్తి రంగంలోకి ప్రైవేట్ సంస్థలను అనుమతించాలని నిర్ణయించింది. ఈ మేరకు దశాబ్దాల నాటి నిబంధనలను మారుస్తూ, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 'అటామిక్ ఎనర్జీ చట్టం2025' సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. ఈ నిర్ణయం ద్వారా అణు విద్యుత్ ఉత్పత్తిలో కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యానికి ద్వారాలు తెరుచుకోనున్నాయి.

భారతదేశం 1962లో రూపొందించిన అటామిక్ ఎనర్జీ చట్టం ప్రకారం, అణు ఇంధన వనరుల నిర్వహణ మరియు అణు విద్యుత్ ఉత్పత్తి అధికారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సంస్థలకే పరిమితం. అయితే, మారుతున్న ప్రపంచ పరిణామాలు మరియు దేశంలో విపరీతంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని మోదీ సర్కార్ ఈ పాత చట్టానికి సవరణలు చేయాలని నిర్ణయించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా, ఇంధన స్వయం సమృద్ధి సాధించడం అత్యవసరం. ఇందుకోసం బొగ్గు ఆధారిత విద్యుత్ పై ఆధారపడటాన్ని తగ్గించి, కాలుష్య రహిత అణు విద్యుత్ వైపు మళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం భారతదేశం తన విద్యుత్ అవసరాల కోసం ఎక్కువగా థర్మల్ పవర్ పైనే ఆధారపడుతోంది. భవిష్యత్తులో 'నెట్ జీరో' లక్ష్యాలను చేరాలంటే అణు విద్యుత్ ఉత్పత్తిని భారీగా పెంచాల్సి ఉంది. రాబోయే రెండు దశాబ్దాల్లో దేశంలో అణు విద్యుత్ సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడానికి దాదాపు లక్షన్నర కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు అవసరమవుతాయి. కేవలం ప్రభుత్వ నిధులతోనే ఇంతటి భారీ ప్రాజెక్టులను చేపట్టడం కష్టం కాబట్టి, ప్రైవేట్ రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ఈ రంగంలోకి ఆహ్వానించడం అనివార్యమని ప్రభుత్వం భావించింది. ఈ కొత్త విధానం ద్వారా అణు విద్యుత్ కేంద్రాల స్థాపనలో టాటా, రిలయన్స్, అదానీ వంటి దేశీయ దిగ్గజ సంస్థలతో పాటు అంతర్జాతీయ కంపెనీలు కూడా భాగస్వాములు అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో, తక్కువ స్థలంలో నిర్మించగలిగే 'స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల' సాంకేతికతపై ప్రైవేట్ కంపెనీలు దృష్టి సారించనున్నాయి. అయితే, అణు భద్రత విషయంలో రాజీ పడకుండా కేంద్రం కఠిన నిబంధనలను విధించనుంది. అణు ఇంధనమైన యురేనియం సరఫరా, వినియోగం, అణు వ్యర్థాల నిర్వహణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది. ప్రైవేట్ కంపెనీలు కేవలం విద్యుత్ ఉత్పత్తి, పరికరాల సరఫరా మరియు పెట్టుబడుల వరకే పరిమితమవుతాయని, వ్యూహాత్మక నియంత్రణ ప్రభుత్వం వద్దే ఉంటుందని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఏది ఏమైనా, అత్యంత సున్నితమైన ఈ రంగాన్ని ప్రైవేట్ పరం చేయడం ద్వారా భారత్ తన ఇంధన రంగ ముఖచిత్రాన్నే మార్చేయబోతోందని చెప్పవచ్చు.

# చావు అంచుల నుండి సెల్ఫీ వేడుకోలు

(మొదటిపేజీ తరువాయి)



కన్నీళ్లు తెప్పిస్తోంది. చావు బతుకుల మధ్య పోరాడుతూనే, తనలాంటి కౌలు రైతుల గోడును ప్రభుత్వానికి వినిపించడానికి అతడు చేసిన ఆవేదన నిండిన ప్రయత్నం అందరినీ కలచివేస్తోంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం శంకరగిరితండాకు చెందిన బాణోత్ వీరన్న అనే 27 ఏళ్ల యువకుడు వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నాడు. సొంత భూమి లేకపోయినా, సేద్యంపై ఉన్న మక్కువతో శంకరగిరితండా, ముదిగొండ మండలం మాధాపురంలో దాదాపు 10 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. ఎన్నో ఆశలతో పత్తి, మిర్చి, వరి పంటలను సాగు చేశాడు. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడ్డాడు. కానీ ప్రకృతి కన్నెర్ర చేయడం, సాగునీటి ఇబ్బందులు, మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఆశలన్నీ ఆవిరయ్యాయి. పెట్టుబడి కోసం చేసిన అప్పులు తడిసి మోపెడయ్యాయి. దాదాపు 15 లక్షల రూపాయల వరకు అప్పులు పేరుకుపోవడంతో దిక్కుతోచని స్థితిలో వీరన్న తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అప్పుల వాళ్ళ ఒత్తిడి, కుటుంబ పోషణ భారమై శనివారం తన పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే, మృత్యువు ఒడిలోకి జారుకుంటున్న ఆ క్షణంలో కూడా వీరన్న తన స్వార్థం చూసుకోలేదు. చేతిలో సెల్ ఫోన్ పట్టుకుని, పురుగుల మందు తాగుతూనే తన గోడును వెళ్లగక్కాడు. "అన్నా.. రైతులుగా వ్యవసాయం చేసే ప్రతి ఒక్కరికీ ఏడుపు వస్తోంది. ఎన్నో నష్టాలు, ధరలు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఈ నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు" అంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని, సబ్సిడీలు ఇవ్వాలని వేడుకున్నాడు. అంతేకాకుండా, పంట పండక కౌలు కట్టలేని దీన స్థితిలో ఉన్న రైతులను భూ యజమానులు కూడా మానవత్వంతో అర్థం చేసుకోవాలని కోరాడు. ఆ వీడియోలో వీరన్న పలికిన ప్రతి మాట వ్యవసాయం చేస్తున్న ప్రతి సగటు రైతు ఆవేదనకు అద్దం పట్టింది. అదృష్టవశాత్తు అటుగా వెళ్తున్న స్థానికులు వీరన్నను గమనించి వెంటనే స్పందించారు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరన్న ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకుని బోరున విలపిస్తున్నారు. పచ్చగా ఉండాల్సిన కుటుంబంలో అప్పుల బాధ చిచ్చు రేపిందని, ప్రభుత్వం తమను ఆదుకుని వీరన్న ప్రాణాలు కాపాడాలని వారు వేడుకుంటున్నారు. ఈ ఘటన కౌలు రైతుల బతుకులు ఎంత దయనీయంగా మారాయో మరోసారి సమాజానికి చాటిచెప్పింది. వీరన్న సెల్ఫీ వీడియో ఇప్పుడు అధికారుల కళ్లు తెరిపిస్తుందా, ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందా అనేది వేచి చూడాలి.

# ఖాకీని వీడి.. ప్రజాసేవలోకి!

## సర్పంచ్ పదవి కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా



**సూర్యపేట,మహా:** రాష్ట్రవ్యాప్తంగా పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ల ప్రక్రియలో బిజీగా ఉండగా, రాజకీయ చైతన్యం ఊపందుకుంది. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కోసం యువత ఏళ్ల తరబడి శ్రమిస్తుంటే, చేతిలో ఉన్న ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం కాదనుకొని ప్రజాసేవే పరమావధిగా భావించిన ఓ పోలీసు అధికారి నిర్ణయం ఇప్పుడు సూర్యపేట జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ సర్పంచ్గా పోటీ చేసి, తన ఊరిని అభివృద్ధి పథంలో నడిపించాలనే దృఢ సంకల్పంతో ఓ ఎస్సై తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. వివరాల్లోకి వెళితే..సూర్యపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 1989లో తన స్వగ్రామం నుంచే కానిస్టేబుల్గా పోలీస్ శాఖలో అడుగుపెట్టిన ఆయన, అంచెలంచెలుగా ఎదిగి ఎస్సై స్థాయికి చేరుకున్నారు. సుదీర్ఘకాలం పాటు వివిధ ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన వెంకటేశ్వర్లుకు, పోలీస్ శాఖలో ఇంకా కొంతకాలం సర్వీస్ మిగిలి ఉంది. అయితే, తన సొంత ఊరైన గుడిబండ గ్రామానికి సర్పంచ్గా సేవ చేయాలనే బలమైన కోరిక ఆయనలో ఎప్పటి నుంచో ఉంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం, సర్పంచ్గా పోటీ చేసే అవకాశం రావడంతో, ఆయన తన ఎస్సై ఉద్యోగాన్ని త్యజించి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలకు కారణమైన గ్రామానికి తాను రుణపడి ఉన్నానని, ఆ రుణం తీర్చుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. "మా ఊరి నుంచే ప్రస్థానం మొదలుపెట్టాను, ఇప్పుడు మా ఊరి కోసమే తిరిగి వచ్చాను. గ్రామ అభివృద్ధి కోసమే నేను ఎస్సై ఉద్యోగాన్ని వదులుకున్నాను. సర్పంచ్గా గెలిచి, నా గ్రామానికి నిస్వార్థంగా సేవ చేయడమే నా ముందున్న ఏకైక లక్ష్యం," అని ఆయన స్పష్టం చేశారు. కేవలం పదవి కోసం కాకుండా, జన్మభూమి రుణం తీర్చుకోవాలనే తపనతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్థులు, సన్నిహితులు స్వాగతిస్తున్నారు.

# శోకంలోనూ వీడని పట్టుదల

## తండ్రి చనిపోయిన వారం రోజులకే నామినేషన్



**సూర్యాపేట,మహా:** రాజకీయం అంటేనే రణక్షేత్రం. అక్కడ గెలవాలనే కసి, పదవిని దక్కించుకోవాలనే తపన కొన్నిసార్లు వ్యక్తిగత బాధలను సైతం పక్కనపెట్టేలా చేస్తాయి. సరిగ్గా ఇలాంటి సంఘటనే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలోని మానాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఓ వైపు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన విషాదం..మరోవైపు దశాబ్దాల రాజకీయ ఆకాంక్ష.. ఈ రెండింటి మధ్య సతమతమవుతూనే చివరికి రాజకీయానికే ఓ కుటుంబం మొగ్గుచూపింది.పూర్తి వివరాల్లోకి వెళితే.. మానాపురం గ్రామానికి చెందిన బానోతు రాంకోటి కుటుంబానికి ఎప్పటి నుంచో సర్పంచ్ పీఠంపై ఆశ ఉంది. తన కుటుంబంలో ఒకరిని గ్రామ ప్రథమ పౌరుడిగా చూడాలన్నది రాంకోటి చిరకాల స్వప్నం. ఎన్నికలు వస్తున్నాయి, పోతున్నాయి తప్ప ఆయన కల మాత్రం నెరవేరడం లేదు. గతంలో పలుమార్లు పోటీకి సిద్ధపడినా, చివరి నిమిషంలో సన్నిహితుల ఒత్తిడి, గ్రామ పెద్దల అభ్యర్థనల మేరకు వెనక్కి తగ్గాల్సి వచ్చేది. కానీ ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, కచ్చితంగా బరిలో నిలవాల్సిందేనని రాంకోటి గట్టిగా నిర్ణయించుకున్నారు. అయితే విధి మరోలా తలచింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడానికి సరిగ్గా వారం రోజుల ముందే రాంకోటి తండ్రి, ఇంటి పెద్ద అయిన బానోతు బాల్య అనారోగ్యంతో మృతి చెందారు. తండ్రి మరణంతో ఆ ఇంట తీవ్ర విషాదం అలుముకుంది. కర్మకాండలు ముగిసి, ఆ కుటుంబం ఇంకా ఆ బాధ నుంచి పూర్తిగా కోలుకోనే లేదు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారులకు వీడ్కోలు



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాలో అధ్యయనం, పరిశీలనకు అపారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఆర్ఎస్, ఐఎస్ఎస్, ఐఆర్ఎంఎస్, ఐపీఓఎస్, ఐడిఏఎస్, ఐఇఎస్ అధికారుల బృందానికి నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన పర్యటనలో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మునిసిపల్, పంచాయతీ రాజ్ సహా ప్రతి శాఖకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడం భవిష్యత్ ప్రణాళికలు, పరిపాలనా నిర్ణయాల్లో మేలైన అవగాహనను కల్పిస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ 'ఆల్ ది బెస్ట్' తెలిపారు. అంతకుముందు శిక్షణలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలను, జిల్లాలోని వివిధ రంగాల పనితీరును ఆసక్తిగా గమనించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీలో నూతనోత్సాహం

- 38 జిల్లాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- జిల్లాల వారీగా బాధ్యుల జాబితా విడుదల
- సొంత జిల్లా కాకుండా ఇతర జిల్లాల నేతలకు పగ్గాలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**హైద్రాబాద్, మహా:** తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నూతన ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. రానున్న రోజుల్లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం, క్యాడర్‌లో జోష్ నింపడమే లక్ష్యంగా ఈ నియామకాలు జరిగినట్లు స్పష్టమవుతోంది. అనుభవం, చురుకుదనం కలగలిపిన నేతలకు ఈ జాబితాలో పెద్దపీట వేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ శనివారం రాష్ట్రంలోని 38 సంస్థాగత జిల్లాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆదేశానుసారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు ఈ జాబితాను విడుదల చేశారు. ఈ నియామకాల్లో పార్టీ నాయకత్వం సరికొత్త వ్యూహాన్ని అనుసరించింది. జిల్లాల్లో పార్టీ పనితీరును నిష్పక్షపాతంగా సమీక్షించేందుకు, సమన్వయం చేసేందుకు, ఆయా జిల్లాలకు చెందిన వారు కాకుండా ఇతర జిల్లాలకు చెందిన సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించడం గమనార్హం. ఈ జాబితాలో మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ న్యాయవాదులు, పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న నేతలకు అవకాశం కల్పించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల విషయానికి వస్తే, ఆదిలాబాద్ ఇన్‌ఛార్జ్‌గా కామారెడ్డికి చెందిన మాజీ ఎమ్మెల్యే శ్రీమతి అరుణ తారను, నిర్మల్ ఇన్‌ఛార్జ్‌గా నిజామాబాద్‌కు చెందిన శ్రీమతి గోపిడి స్రవంతి రెడ్డిని నియమించారు. అలాగే కరీంనగర్ బాధ్యతలను మహబూబ్‌నగర్ వాసి అయిన అడ్వకేట్ భండారి శాంతికుమార్, నిజామాబాద్ బాధ్యతలను మేడ్చల్ రూరల్‌కు చెందిన మాధవరం కాంతారావులకు అప్పగించారు. రాజధాని పరిసర ప్రాంతాలు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై కూడా పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. రంగారెడ్డి అర్బన్ ఇన్‌ఛార్జ్‌గా గోల్కొండ ప్రాంతానికి చెందిన ఆలే భాస్కర్, రంగారెడ్డి రూరల్ ఇన్‌ఛార్జ్‌గా మంచిర్యాలకు చెందిన వీరబెల్లి రఘునాథరావు నియమితులయ్యారు. మేడ్చల్ అర్బన్ బాధ్యతలను సేవెళ్ళ మహేందర్, రూరల్ బాధ్యతలను సామా రంగారెడ్డి పర్యవేక్షించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో, నల్గొండ జిల్లాకు ఖమ్మం వాసి అయిన శ్రీ ఉదయ్ ప్రతాప్, సూర్యాపేట జిల్లాకు నల్గొండ వాసి డాక్టర్ తూతుపల్లి రవి కుమార్ నేతృత్వం వహించనున్నారు. యాదాద్రి భువనగిరి బాధ్యతలను ఎన్. శ్రీవర్ధన్ రెడ్డికి అప్పగించారు. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల నియామకాల్లో ఆసక్తికరమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జ్‌గా హైదరాబాద్‌కు చెందిన శ్రీ బద్దం మహిపాల్ రెడ్డిని నియమించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యతలను హనుమకొండకు చెందిన డాక్టర్ విజయ్ చంద్రారెడ్డికి అప్పగించారు. ఇదే సమయంలో ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీధర్ రెడ్డికి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. హనుమకొండ జిల్లాకు యాదాద్రి భువనగిరి వాసి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, ములుగు జిల్లాకు రంగారెడ్డికి చెందిన డాక్టర్ కోరడాల నరేష్ ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తారు. హైదరాబాద్ నగర పరిధిలోని నియోజకవర్గాలకు సంబంధించి గోల్కొండగోషామహల్ బాధ్యతలను యతిపతి శ్రీధర్, భాగ్యనగర్‌మలక్‌పేట బాధ్యతలను జె. రంగారెడ్డి, సికింద్రాబాద్ బాధ్యతలను నాదనం దివాకర్, హైదరాబాద్ సెంట్రల్ బాధ్యతలను వీరెల్లి చంద్రశేఖర్ పర్యవేక్షించనున్నారు. ఈ నూతన ఇన్‌ఛార్జ్‌లు తక్షణమే బాధ్యతలు స్వీకరించి, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర నాయకత్వం సూచించింది. ప్రతి జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వీరి పాత్ర కీలకం కానుంది.

# రైతును రాజుగా మార్చే విజన్ డాక్యుమెంట్

## తెలంగాణ వ్యవసాయం ఇక ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

### గ్లోబల్ సమ్మిట్‌కు 'అగ్రి-చాప్టర్' సిద్ధం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మహా:** డిసెంబర్ నెలలో జరగనున్న అంతర్జాతీయ సదస్సు కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న "దృష్టి పత్రం 2047"లో కీలకమైన "తెలంగాణ వ్యవసాయ - 2047 కృషి అధ్యాయం" తుది రూపం సంతరించుకుంటోంది. ఈ నివేదికపై వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు ఉన్నతాధికారులతో మరోసారి చర్చించారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 లక్షల కోట్ల డాలర్లకు పెంచే లక్ష్యానికి అనుగుణంగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ పత్రంలో రైతును కేంద్రంగా చేసుకున్న ప్రణాళికలు, ఆదాయం పెంచడం, నాణ్యమైన ఉత్పత్తికి ప్రాధాన్యత, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి ముఖ్యాంశాలను చేర్చాలని అధికారులను ఆదేశించారు. పంటల అధిక ఉత్పత్తి, వాటిలో వైవిధ్యం, వాతావరణ మార్పులకు అనువైన సాగు విధానాలు, నీటి వాడకంలో సామర్థ్యం పెంపు, ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ కార్యకలాపాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లేందుకు విస్తృత ప్రణాళికలు అవసరమని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త పరిజ్ఞానాలను వేగంగా అందిపుచ్చుకోవడం ద్వారా తెలంగాణ కృషి క్షేత్రం మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులు పండించిన ఉత్పత్తులకు మంచి అమ్ముడుపోవడానికి అవకాశాలు కల్పించడం, విలువను పెంచే వ్యవసాయ ఉత్పత్తుల తయారీ వ్యవస్థలను విస్తృతం చేయడం అత్యంత అవసరమని మంత్రి నొక్కి చెప్పారు. ఈ కీలక సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, వ్యవసాయ సంచాలకులు గోపి, ఉద్యాన సంచాలకులు యాస్మిన్ బాషా, వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉప కులపతులు జానయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10 గ్యాంగులకు చెందిన 86 మంది బైండోవర్

## కేసులను విచారించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ముఠా తగాదాలతో అశాంతి రేపుతున్న అసాంఘిక శక్తులపై నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. పది ప్రధాన ముఠాలకు చెందిన సభ్యులను అదనపు జిల్లా మెజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) హోదాలో ప్రత్యేక కోర్టు నిర్వహించారు. నగరంలోని సౌత్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్ పరిధిల్లో ఆధిపత్య పోరు కోసం ఘర్షణ పడుతున్న వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతూ, ప్రత్యర్థి ముఠాలపై దాడులకు తెగబడుతున్న వారిని పోలీస్ కమిషనర్ విచారించారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 126 కింద 86 మందిని కమిషనర్ బైండోవర్ చేశారు. రాబోయే ఏడాది కాలం పాటు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడబోమని, సత్ప్రవర్తనతో ఉంటామని వారి చేత సెక్యూరిటీ బాండ్లు రాయించుకున్నారు. బాండ్ రాసిచ్చిన కాలపరిమితిలోపు ఎవరైనా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బాండ్‌ను రద్దు చేయడంతో పాటు, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచ్ డీసీపీ కె.అపూర్వారావు, సంబంధిత ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# మోడీ అమ్ములపొదిలోని 10 ప్రధాన అస్త్రాలు

- పార్లమెంట్ వింటర్ సెషన్‌లో పది కీలక బిల్లులు
- వక్ఫ్ బోర్డు నుంచి 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' వరకు
- దేశ గతిని మార్చే దిశగా అడుగులు
- డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్‌లో చర్చకు రానున్న పది అత్యంత ప్రాధాన్యత కలిగిన బిల్లులు

**హైదరాబాద్, మహా:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాల రూపకల్పన అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ. దేశ భవిష్యత్తును, పరిపాలనా విధానాన్ని నిర్దేశించే ఈ ప్రక్రియకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వేదిక కాబోతున్నాయి. డిసెంబర్ 1వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 20వ తేదీ వరకు (అంచనా ప్రకారం) కొనసాగే ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పది బిల్లులను ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. కేవలం సాధారణ పరిపాలనా పరమైన మార్పులే కాకుండా, సామాజిక, ఆర్థిక, మరియు ఎన్నికల వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే లక్ష్యంతో ఈ బిల్లులను రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వక్ఫ్ బోర్డు అధికారాల సవరణ, దేశవ్యాప్తంగా ఒకే ఎన్నికల విధానం వంటి అంశాలు ఇప్పటికే రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో అసలు ఆ పది బిల్లులు ఏవి, వాటి ఉద్దేశ్యం ఏమిటి, అవి సామాన్యుడిపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే అంశాలను లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రభుత్వం తన అజెండాను సిద్ధం చేసుకుంది. ఈసారి సమావేశాల్లో ప్రధాన ఆకర్షణగా, మరియు ప్రధాన చర్చనీయాంశంగా మారబోతున్నవి పది కీలక బిల్లులు. వీటిలో మొదటిది మరియు అత్యంత చర్చనీయాంశమైనది వక్ఫ్ సవరణ బిల్లు. వక్ఫ్ బోర్డుల అధికారాలను నియంత్రించడం, వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను పెంచడం, మరియు బోర్డు కూర్పులో ముస్లింయేతరులకు కూడా స్థానం కల్పించడం వంటి కీలక అంశాలను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఇప్పటికే జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉన్న ఈ బిల్లును ఈ సమావేశాల్లోనే ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. దీనిపై విపక్షాలు, ముస్లిం సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో సభలో వాడివేడి చర్చ జరగడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు దేశ రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసే సత్తా ఉన్న 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' (జమిలి ఎన్నికల) బిల్లు కూడా ఈ జాబితాలో ప్రధానమైనది. లోక్‌సభకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఖర్చును, సమయాన్ని ఆదా చేయవచ్చని ప్రభుత్వం వాదిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ నివేదిక ఆధారంగా ఈ బిల్లును రూపొందించారు. ఇది రాజ్యాంగ సవరణ బిల్లు కాబట్టి, దీని ఆమోదానికి పార్లమెంట్‌లో ప్రత్యేక మెజారిటీ అవసరం. అలాగే దేశ అంతర్గత భద్రత మరియు విపత్తుల నిర్వహణకు సంబంధించి విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లును కూడా ప్రభుత్వం తీసుకురానుంది. దేశంలో తరచూ సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, నిధుల వినియోగంలో జవాబుదారీతనం పెంచడానికి ఈ సవరణలు దోహదపడతాయని భావిస్తున్నారు. వాణిజ్యం, రవాణా రంగానికి ఊతమిచ్చేలా కోస్టల్ షిప్పింగ్ బిల్లును కూడా ఈ సెషన్‌లో ప్రవేశపెట్టనున్నారు. సముద్ర తీర ప్రాంతాల ద్వారా సరుకు రవాణాను ప్రోత్సహించడం, తద్వారా రవాణా ఖర్చులను తగ్గించడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అలాగే సహకార రంగాన్ని బలోపేతం చేసే దిశగా మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ (సవరణ) బిల్లును ప్రభుత్వం తీసుకురానుంది. సహకార సంఘాల్లో ఎన్నికల నిర్వహణ, పారదర్శకత, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడం వంటి అంశాలపై ఈ బిల్లు దృష్టి సారిస్తుంది. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో రైతుల నుంచి వస్తున్న డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగానికి సంబంధించిన కొన్ని సాంకేతిక సవరణ బిల్లులు కూడా జాబితాలో ఉన్నట్లు సమాచారం. రైల్వే రంగానికి సంబంధించి ప్రయాణికుల భద్రత, సేవలను మెరుగుపరచడం, రైల్వే ఆస్తుల నిర్వహణకు సంబంధించి రైల్వే చట్ట సవరణ బిల్లు కూడా చర్చకు రానుంది.

# కంచే చేను మేస్తే.. జింకలకు దిక్కెవరు?

- నీలాద్రి పార్కులో అధికారుల కనుసన్నల్లోనే వేట!
- విందు కోసం అమాయక జింకల బలి?
- రక్షకులే భక్షకులు.. అర్బన్ పార్కులో వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకం!
- జింకల మృతిపై టాస్క్ ఫోర్స్ ఆరా.. విచారణ వేళ మీడియాకు 'నో ఎంట్రీ'
- కుక్కల దాడిలో కొన్ని.. తుపాకీ గుళ్లకు మరికొన్ని!

**ఖమ్మం బ్యూరో, మహా:**



ప్రకృతి రమణీయతకు, పర్యావరణ సమతుల్యతకు ప్రతీకగా నిలవాల్సిన అభయారణ్యం నేడు వన్యప్రాణులకు మరణశయ్యగా మారుతోంది. సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాల్సిన ఉద్యానవనం, అక్రమార్కుల విందు వినోదాలకు అడ్డాగా మారిందనే ఆరోపణలు సత్తుపల్లిలో సంచలనం సృష్టిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం ఒకవైపు, వేటగాళ్ల దురాగతం మరోవైపు వెరసి మూగజీవాల ప్రాణాలను హరిస్తున్నాయి. సాక్షాత్తు అటవీ శాఖ అధికారులే వేటగాళ్లకు సహకరించారన్న వార్తలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సత్తుపల్లి పట్టణ పరిధిలోని వేంసూరు రోడ్డులో సుమారు 375 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న నీలాద్రి అర్బన్ పార్కు వన్యప్రాణుల పాలిట ప్రమాదకరంగా పరిణమించింది. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య స్వేచ్ఛగా విహరించాల్సిన జింకలు వరుసగా మృత్యువాత పడుతుండటం పర్యావరణ ప్రేమికులను కలచివేస్తోంది. పార్కు నిర్వహణలో లోపాలు, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వీధి కుక్కలు పార్కులోకి చొరబడి జింకల ప్రాణాలను తీస్తున్నాయి. అయితే, కేవలం కుక్కల దాడులే కాకుండా, పార్కులో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించడం, బయటి వ్యక్తులు యథేచ్ఛగా లోపలికి ప్రవేశించి జింకలను వేటాడటం వంటి ఘటనలు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. అటవీ సంపదను కాపాడాల్సిన కొందరు అధికారులే భక్షకులుగా మారారన్న ఆరోపణలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ఇటీవల జరిగిన ఒక విందు కార్యక్రమం కోసం ఆగంతకులు పార్కులోకి ప్రవేశించి, గన్ ద్వారా జింకలను కాల్చి చంపారని, ఆ మాంసాన్ని విఐపిలకు వడ్డించారని పలువురు జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. స్థానిక ఫారెస్ట్ సిబ్బంది సహకారంతోనే ఈ తంతు జరిగిందన్న ఆరోపణలు రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ వ్యవహారం మీడియాలోనూ, పత్రికల్లోనూ ప్రముఖంగా రావడంతో స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి తక్షణ విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై నిగ్గు తేల్చేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం సత్తుపల్లికి చేరుకున్నారు. నీలాద్రి అర్బన్ పార్కులోని ఘటనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన విచారణ బృందం, స్థానిక రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ల నుండి వివరాలు సేకరించింది. వన్యప్రాణులకు రక్షణ కవచంలా ఉండాల్సిన అధికారులే, వేటగాళ్లకు మార్గదర్శకులుగా మారడంపై జంతు ప్రేమికులు మండిపడుతున్నారు. ఇది ముమ్మాటికీ "కంచే చేను మేసిన" చందంగా ఉందని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, విచారణ సమయంలో మీడియా ప్రతినిధులను అనుమతించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. టాస్క్ ఫోర్స్ అధికారులు పార్కును సందర్శించిన వేళ, వివరాలు సేకరించేందుకు వెళ్లిన మీడియాను అధికారులు అడ్డుకున్నారు. దీనిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతోందని, విచారణ పూర్తయిన వెంటనే వాస్తవాలను వెల్లడిస్తామని చెప్పి అధికారులు దాటవేశారు. ఏది ఏమైనా, అర్బన్ పార్కులో జరుగుతున్న ఈ అరాచకాలపై నిష్పక్షపాత విచారణ జరిపి, మూగజీవాలను బలితీసుకున్న వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# డిపిఆర్ఓ వెంకటేశంకు పదవీ విరమణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లా పౌర సంబంధాల అధికారి పిసి వెంకటేశం శనివారం పదవి విరమణ పొందారు. రంగారెడ్డి జిల్లా జిల్లా సమీకృత కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి హాజరై డిపిఆర్ఓకు అభినందనలు తెలియజేశారు. జిల్లా అధికారులు తోటి ఉద్యోగులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

WEEKEND ANALYSIS
వీకెండ్ అనాలసిస్

# సీఎం రేవంత్.. రెండేళ్ళు


కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

**తెలంగాణ కాంగ్రెస్ లో డిసెంబర్ మాసం సంచలనాలకు వేదిక కాబోతున్నది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి రెండేళ్ళు అవుతుండగా, పాలనలో తనదైన ముద్ర వేశారు. పార్టీకి రాజకీయ విజయాలు అందించారు. అయితే రెండేళ్ళుగా ఢిల్లీ హైకమాండ్ తీసుకున్న నిర్ణయాలు.. ఆయనకు అడుగడుగునా ఆటంకాలు కలిగించేలా ఉన్నాయనే చర్చ ఉన్నది. ఆటంకాలు ఎన్ని ఎదురైనా మొండిగా దూసుకెళ్ళి.. విజయం సాధించడమే రేవంత్ నైజం. ఎమ్మెల్సీలు ఎంపిక, కేబినెట్ విస్తరణ, పీసీసీ కమిటీ, డీసీసీలు అన్నింటా సీఎంకు దక్కిన గౌరవం.. హైకమాండ్ కు ఇచ్చిన ప్రాధాన్యం చూస్తే చెప్పకోలేని పరిస్థితి ఉన్నది. దీనివల్ల పార్టీకి కలిగే ప్రయోజనాలపై చర్చ జరుగుతున్నది. గాలి ఎలా ఉన్నా దాని దిశమార్చే శక్తి తనకున్నదని సీఎం రేవంత జూబ్లీహిల్స్ విజయం ద్వారా చాటి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలు చోటుచేసుకునే వాతావరణం కనబడుతోంది.**

**- తాజా రాజకీయ పరిణామాలపై మహాపత్రిక ఎడిటర్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కాంగ్రెస్ పార్టీ అంటేనే చిత్రవిచిత్రాలు జరుగుతుంటాయి. అధికారంలో ఉన్న రాష్ట్రంలో తనంతట తాను బలహీనపరచుకోవడం ఎలాగో.. కాంగ్రెస్ కు తెలిసినంతగా మరే పార్టీకి తెలియదన్న నానుడి చాలా కాలంగా ఉంది. కాంగ్రెస్ నుండి పుట్టిన అనేక పార్టీలు మనుగడలో ఉన్నాయి. బలం లేనపుడు.. తమ శక్తియుక్తులన్నీ పెట్టి అధికారంలోకి తీసుకు వచ్చిన నాయకుడికి పగ్గాలు అప్పగించి.. తర్వాత ఇబ్బందులకు గురిచేయడం, పూర్తిస్వేచ్ఛనివ్వక పోవడం, ఎక్కడ లేని సమీకరణలన్నీ అప్లయ్ చేసి.. బలహీనపరిచి, చివరకు అధికారం పోగోట్టుకోవడం చాలా రాష్ట్రాల్లో జరిగింది. ఇలాంటి విద్య కాంగ్రెస్ కు తెలిసినంతగా మరెవరికీ తెలియదని సీనియర్ రాజకీయ వేత్తలు అంటుంటారు. గతంలో పంజాబ్, ఉమ్మడి ఏపీ, బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర తో పాటు అనేక రాష్ట్రాల్లో ఇలాంటి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. ఇపుడు ప్రజల మద్దతుతో గెలిచిన కర్నాటక, తెలంగాణలలోనూ కాంగ్రెస్ హైకమాండ్ అనుసరిస్తున్న వైఖరి, నేతల తీరు రకరకాల చర్చలకు దారితీస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ చుట్టూ తిరిగే నేతలందరినీ కట్ చేయాలన్న కుట్ర చాలా రోజులుగా.. హైకమాండ్ పేరుతో కొందరు నేతలు చేస్తున్నారు. ఆశలే లేని చోట.. అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడు రేవంత్. రేవంత్ ను తక్కువ అంచనా వేసిన వారు దెబ్బతిని.. రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించే పరిస్థితి వచ్చింది. పట్టుదల, వ్యూహం, ధైర్యం కలగలిస్తే రేవంత్. తెలంగాణ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, ముఖ్యమంత్రిగా బలమైన ముద్ర వేసేందుకు ఆయన శతధా ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ నే తన బ్రాండ్ కు గ్రౌండ్ గా ఎంచుకుని కష్టపడుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుండీ ప్రతిపక్షాలు సోషల్ మీడియా తుఫాన్ తో నిందలు, ఆరోపణలు, వ్యక్తిత్వ హననాలు అనేకం చేసింది. ఒక విపక్షం ఐదేళ్ళలో ఏం చేయగలదో.. రెండేళ్ళలోనే అంతకుమించి చేసిన జూబ్లీహిల్స్ సాక్షిగా అవన్నీ సీఎం రేవంత్ డస్ట్ బిన్ లో వేశాడు. అయితే ఇదంతా ఓవైపు. ఇవి ఎలాగైనా ఎదుర్కొంటాడు. కానీ సొతపార్టీలో చేస్తున్న చికాకులు.. ఆయన అనుచరులు, ఆయన అభిమానులు, ఆయన ముఖ్యమంత్రి అయితే చాల నుకున్నవారిని ఆందోళనకు గురిచేస్తోంది. అంతా బాగుంది.. అనుకునేలోపు.. ఓ బాంబు. ప్రధానంగా పార్టీ పదవుల విషయంలో రేవంత్ మనిషంటే చాలు కట్ చేస్తున్నారన్న చర్చ ఉంది. నాడు పీసీసీ కమిటీ సందర్భంలో ఉపాధ్యక్షులుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్, ఫహీం, సత్తు మల్లేష్ లాంటి అనేక నేతలను పక్కనపెట్టారు. డీసీసీల విషయంలోనూ అదే పరిస్థితి. మొతతం 36లో లో... 35మంది సీఎం హార్డ్ కోర్ వర్గం కానివారికి ఇచ్చారని, సీఎం మనిషంటే.. ఏదో ఒక సాకు పెట్టి నిర్దాక్షిణ్యంగా జాబితా నుండి కట్ చేశారన్న విమర్శలున్నాయి. గతంలో ఎమ్మెల్సీల ఎంపిక సందర్భంలోనూ సీఎంకు అత్యంత సన్నిహితులు, ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డికి రాకుండా కొందరు అడ్డుపడ్డారు. వైఎస్సార్ కు కేవీపీ తరహాలో సీఎం రేవంత్ రెడ్డి కోసం, పార్టీని అధికారంలోకి తీసుకు రావడం కోసం వేం నరేందర్ రెడ్డి ఎంత కష్టపడ్డారో తెలంగాణ అంతటా తెలుసు. అయినా జరుగుతున్న పరిణామాలు.. పార్టీతో సంబంధం లేకండా చేస్తున్న ప్రయత్నాలపై రాజకీయ విశ్లేషకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

> **ఎమ్మెల్సీలు ఎంపిక, కేబినెట్ విస్తరణ, పీసీసీ కమిటీ, డీసీసీలు అన్నింటా సీఎంకు దక్కిన గౌరవం.. హైకమాండ్ కు ఇచ్చిన ప్రాధాన్యం చూస్తే చెప్పకోలేని పరిస్థితి ఉన్నది. దీనివల్ల పార్టీకి కలిగే ప్రయోజనాలపై చర్చ జరుగుతున్నది. గాలి ఎలా ఉన్నా దాని దిశమార్చే శక్తి తనకున్నదని సీఎం రేవంత జూబ్లీహిల్స్ విజయం ద్వారా చాటి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలు చోటుచేసుకునే వాతావరణం కనబడుతోంది.**

> **బలం లేనపుడు.. తమ శక్తియుక్తులన్నీ పెట్టి అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడికి పగ్గాలు అప్పగించి.. తర్వాత ఇబ్బందులకు గురిచేయడం, పూర్తిస్వేచ్ఛనివ్వకపోవడం, లేదా ఎక్కడ లేని సమీకరణలన్నీ అప్లయ్ చేసి.. అతడికి బాధ్యత అప్పగించకపోవడం, బలహీనపరిచి, చివరకు అధికారం పోగోట్టుకోవడం చాలా రాష్ట్రాల్లో జరిగింది. ఇలాంటి విద్య కాంగ్రెస్ కు తెలిసినంతగా మరెవరికీ తెలియదని సీనియర్ రాజకీయ వేత్తలు అంటుంటారు.**

> **బలం లేనపుడు.. తమ శక్తియుక్తులన్నీ పెట్టి అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడికి పగ్గాలు అప్పగించి.. తర్వాత ఇబ్బందులకు గురిచేయడం, పూర్తిస్వేచ్ఛనివ్వకపోవడం, లేదా ఎక్కడ లేని సమీకరణలన్నీ అప్లయ్ చేసి.. అతడికి బాధ్యత అప్పగించకపోవడం, బలహీనపరిచి, చివరకు అధికారం పోగోట్టుకోవడం చాలా రాష్ట్రాల్లో జరిగింది. ఇలాంటి విద్య కాంగ్రెస్ కు తెలిసినంతగా మరెవరికీ తెలియదని సీనియర్ రాజకీయ వేత్తలు అంటుంటారు.**

ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ ప్రత్యర్థులు ఆశించిన దానికంటే, అనుకున్నదానికంటే వేగంగా, బలంగా పట్టుబిగించారు. రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరుగుతున్న కొద్దీ, పార్టీలో విభిన్నతలు తీవ్రం అవుతున్నాయన్న అంచనా చర్చలో ఉంది. రేవంత్‌కు పూర్తి పార్టీ నియంత్రణ రావద్దని కుట్రలు చేస్తున్నట్లు ఢిల్లీ నుండి వచ్చే నిర్ణయాలు చెబుతున్నాయి. ఒక్క సీఎం పదవి విషయంలో తప్ప మిగతా అంశాల్లో సీఎం మద్దతుదారుల ఆకాంక్షలకు భిన్నంగా నిర్ణయాలు జరుగుతున్నాయన్న వాతావరణం బయటకు కనిపిస్తోంది. దీని వెనుక ఎవరిప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి.. పార్టీకి వీటివల్ల ఏమైనా ప్రయోజనమా అన్న చర్చ జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ కు ఇవన్నీ తెలియకుండా ఎలా ఉంటాయి? త్వరలోనే అంతర్గతంగా అడ్డుపుల్లలు వేస్తున్న వారికి చెక్ పెట్టే దిశగా సీఎం నిర్ణయాలు ఉండబోతున్నాయన్న చర్చ జరుగుతోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 7తో సీఎంగా రెండేళ్ళు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ పై పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. విజన్ డాక్యుమెంట్ ద్వారా దేశం దృష్టిని ఆకర్షించబోతున్నారు. గత ఏడాదికాలంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్ళేలా విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నారు. ఈ డాక్యుమెంట్ దేశంలో చర్చగా మారబోతున్నది. హైదరాబాద్ కు టోక్యో, న్యూయార్క్ లాంటి నగరాలతోనే పోటీ అని తరచూ ప్రకటిస్తున్న సీఎం రేవంత్.. రాష్ట్రాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్ళే వ్యూహంతో పని చేస్తున్నారు. రెండోసారి కూడా సీఎం కావాలన్న బలమైన కాంక్షతో పనిచేస్తున్నారు.

గత కొంతకాలంగా ఢిల్లీలో జరుగుతున్న నిర్ణయాలు, ప్రభుత్వంపై.. సీఎంపై ఫిర్యాదులు చేస్తున్న వారికి త్వరలోనే చెక్ పడుతుందన్న చర్చ మొదలైంది. ఢిల్లీలో సీఎం రేవంత్ మద్దతుదారులకు, ముఖ్యమంత్రి శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న వారికి కొందరు తరచూ ఇబ్బందులు పెడుతున్నారు. దీనికి చెక్ పెట్టేలా ఇటు పార్టీ, అటు ప్రభుత్వ ప్రక్షాళనకు రంగం సిద్ధమైందన్న ప్రచారం ఉంది. విజన్ డాక్యుమెంట్, గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ సరికొత్తగా రాజకీయం చేసే అవకాశాలు కనబడుతున్నాయి. కొత్తటీమ్ తో దూకుడుగా మళ్ళీ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా కార్యాచరణ తీసుకునే అవకాశముంది. 2028 డిసెంబర్ లక్ష్యంగా నిర్ణయాలు, కార్యాచరణ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.


> **ముఖ్యమంత్రి రేవంత్ చుట్టూ తిరిగే నేతలందరినీ కట్ చేయాలన్న కుట్ర చాలా రోజులుగా.. హైకమాండ్ పేరుతో కొందరు నేతలు చేస్తున్నారు. ఆశలే లేని చోట.. అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడు రేవంత్. రేవంత్ ను తక్కువ అంచనా వేసిన వారు దెబ్బతిని.. రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించే పరిస్థితి వచ్చింది. పట్టుదల, వ్యూహం, ధైర్యం కలగలిస్తే రేవంత్. తెలంగాణ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, ముఖ్యమంత్రిగా బలమైన ముద్ర వేసేందుకు ఆయన శతధా ప్రయత్నిస్తున్నారు.**

> **అధికారంలోకి వచ్చిన నాటినుండీ ప్రతిపక్షాలు సోషల్ మీడియా తుఫాన్ తో నిందలు, ఆరోపణలు, వ్యక్తిత్వ హననాలు అనేకం చేసింది. ఒక విపక్షం ఐదేళ్ళలో ఏం చేయగలదో.. రెండేళ్ళలోనే అంతకుమించి చేసినా జూబ్లీహిల్స్ సాక్షిగా అవన్నీ సీఎం రేవంత్ డస్ట్ బిన్ లో వేశాడు. అయితే ఇదంతా ఓవైపు. ఇవి ఎలాగైనా ఎదుర్కొంటాడు. కానీ సొతపార్టీలో చేస్తున్న చికాకులు.. ఆయన అనుచరులు, ఆయన అభిమానులు, ఆయన ముఖ్యమంత్రి అయితే చాలనుకున్నవారిని ఆందోళనకు గురిచేస్తోంది. అంతా బాగుంది.. అనుకునేలోపు.. అలా ఏం లేదని ఓ బాంబు వేస్తున్నట్లు కనబడుతోంది.**

> **ప్రధానంగా పార్టీ పదవుల విషయంలో రేవంత్ మనిషంటే చాలు కట్ చేస్తున్నారన్న చర్చ ఉంది. నాడు పీసీసీ కమిటీ సందర్భంలో ఉపాధ్యక్షులుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్, ఫహీం, సత్తు మల్లేష్ లాంటి అనేక నేతలను పక్కనపెట్టారు. డీసీసీల విషయంలోనూ అదే పరిస్థితి. మొతతం 36లో లో... 35మంది సీఎం హార్డ్ కోర్ వర్గం కానివారికి ఇచ్చారని, సీఎం మనిషంటే.. ఏదో ఒక సాకు పెట్టి నిర్దాక్షిణ్యంగా జాబితా నుండి కట్ చేశారన్న విమర్శలున్నాయి.**

# రేవంత్ రాజముద్ర

**రాజకీయాల్లో సంక్షోభం వచ్చినప్పుడు కుంగిపోవడం సామాన్య లక్షణం, కానీ ఆ సంక్షోభాన్ని ఒక సువర్ణావకాశంగా మలుచుకుని, తన వైఫల్యాన్ని వెతుక్కుంటూ వచ్చిన ప్రత్యర్థులనే ఆత్మరక్షణలో పడేయడం అసామాన్య నాయకత్వ లక్షణం. తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు సరిగ్గా అదే చేసి చూపించారు. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల అంశం కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఇబ్బందిగా మారుతుందని, ఇదే అదనుగా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడతాయని రాజకీయ పండితులు మొదలుకొని సామాన్యుల వరకు అంతా ఊహించారు. కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, కోర్టు తీర్పును గౌరవిస్తూనే రేవంత్ రెడ్డి అమలు చేసిన ఒక అదృశ్య వ్యూహం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. బీసీ నినాదాన్ని ఎత్తుకోవాలని చూసిన ప్రతిపక్షాలకు.. ఆ నినాదం ఎత్తడానికి వీల్లేకుండా కట్టుదిట్టం చేసిన ఘనత రేవంత్ రెడ్డి 'మాస్టర్ మైండ్' దే**



తెలంగాణ రాజకీయ యవనికపై రేవంత్ రెడ్డి అనే పేరు ఒక ప్రభంజనం అని మరోసారి రుజువైంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదని తేలిపోవడంతో, పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది. సహజంగానే ఇది ప్రతిపక్షాలకు ఒక వరంలా కనిపించింది. బీఆర్ఎస్, బీజేపీలు ఈ అంశాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ద్రోహి అని ముద్ర వేయడానికి సిద్ధమయ్యాయి. జిల్లాల వారీగా ధర్నాలు, రాస్తారోకోలతో రేవంత్ సర్కార్ ను ఇరకాటంలో పెట్టాలని స్కెచ్ వేశాయి. కానీ, రేవంత్ రెడ్డి ఆలోచనలు ఆషామాషీగా ఉండవని వారికి ఆలస్యంగా తెలిసొచ్చింది. తాను ఒక అడుగు వెనక్కి వేసింది భయంతో కాదు, పదింతల వేగంతో ప్రత్యర్థిని దెబ్బకొట్టడానికని రేవంత్ తన వ్యూహంతో నిరూపించారు. ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రయోగించిన అత్యంత శక్తివంతమైన అస్త్రం 'క్షేత్రస్థాయి స్వేచ్ఛ'. రాష్ట్ర స్థాయిలో పార్టీల మధ్య వైరం ఉన్నప్పటికీ, గ్రామ స్థాయిలో గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత నిస్తూ, పొత్తుల విషయంలో స్థానిక నాయకత్వానికి పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం ఒక సంచలన నిర్ణయం. దీని ఫలితమే ఈరోజు మనం చూస్తున్న విచిత్ర రాజకీయ దృశ్యం. రాష్ట్రంలో బద్ధ శత్రువులుగా ఉన్న కాంగ్రెస్‌బీఆర్ఎస్, కాంగ్రెస్‌లెఫ్ట్ పార్టీలు, కొన్నిచోట్ల ఏకంగా కాంగ్రెస్‌బీజేపిలు కూడా స్థానిక అవసరాల రీత్యా చేతులు కలిపాయి. ఎప్పుడైతే ఈ విచిత్రమైన కలయికలు మొదలయ్యాయో, అప్పుడే ప్రతిపక్షాల వ్యూహానికి గండి పడింది. తమ పార్టీ జెండా మోసే కింది స్థాయి కార్యకర్తలే కాంగ్రెస్ తో కలిసి నామినేషన్లు వేస్తుంటే, ఇక రాష్ట్ర నాయకత్వం ఏ మొహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తుంది?ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డిపై దాడి చేయాలనుకున్న విపక్షాల పాచికలు పారలేదు. ఎందుకంటే, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నది తమ సొంత పార్టీ వాళ్లే అయినప్పుడు, విమర్శలు చేస్తే అది సొంత కళ్ళను పొడుచుకున్నట్టే అవుతుంది. అందుకే ఈ ఎన్నికల్లో ఎక్కడా బీసీ నినాదం గట్టిగా వినిపించడం లేదు. ఒకవేళ కేసీఆర్ గానీ, బండి సంజయ్ గానీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడితే, అది పరోక్షంగా వారి పార్టీ క్యాడర్ చేసుకున్న ఒప్పందాలను తప్పుబట్టినట్టే. ఇలా విపక్షాలను 'లాక్' చేసి, వారు కనీసం నోరు మెదపలేని పరిస్థితిని కల్పించడం రేవంత్ రెడ్డి రాజకీయ పరిణతికి నిదర్శనం. ప్రతికూల పరిస్థితులను కూడా తనకు అనుకూలంగా మార్చుకుని, "నాతో పెట్టుకుంటే ఇలాగే ఉంటుంది" అని రేవంత్ రెడ్డి పరోక్ష హెచ్చరిక జారీ చేసినట్లయింది. ఈ పరిణామాలను గమనిస్తే, రేవంత్ రెడ్డి కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదు, ప్రజల నాడి తెలిసిన మాస్ లీడర్ అని అర్థమవుతుంది. స్థానిక ఎన్నికల్లో సిద్ధాంతాల కంటే వ్యక్తిగత సంబంధాలు, గెలుపు సమీకరణాలే ముఖ్యమని గుర్తించిన ఆయన, ఆ దిశగానే పావులు కదిపారు. దీనివల్ల కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం పెరగడమే కాకుండా, భవిష్యత్తులోనూ స్థానిక సంస్థలపై పట్టు సాధించే అవకాశం దక్కింది. అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ఇంతటి క్లిష్టమైన సమస్యను ఇంత చాకచక్యంగా పరిష్కరించడం, ప్రతిపక్షాలు కనీసం విమర్శించడానికి కూడా అవకాశం ఇవ్వకుండా చేయడం నిజంగా అద్భుతం. ఈ 'పొలిటికల్ మాస్టర్ పీస్' గేమ్ తో రేవంత్ రెడ్డి తన రాజకీయ స్థాయిని మరో మెట్టు పైకి ఎక్కించుకున్నారని, రాబోయే రోజుల్లో ఆయన్ను ఢీకొట్టడం ప్రతిపక్షాలకు అంత తేలిక కాదని స్పష్టమవుతోంది.

**రచనలకు ఆహ్వానం**
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# జిల్లా న్యాయ అధికారుల సదస్సు




**ఆదిలాబాద్ మహా :** న్యాయ, పోలీస్, ఆబ్కారీ, జైలు శాఖల అధికారులు సమిష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్ రావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన న్యాయ అధికారుల సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, అధికారులు సమిష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలికంగా పెండింగ్ కేసులను, ఫోక్సో, గంజాయి వంటి కేసులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. జిల్లా కోర్టులోని వివిధ విభాగాల్లో అక్టోబర్ మాసాంతానికి 7310 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, 98 కేసులు దీర్ఘాకాలికంగా పెండింగ్ ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 18 భూ సేకరణ కేసుల 66 లక్షల రూపాయలకు సంబంధించిన వివరాలను సీసీఎల్ఏ నుండి ఇరిగేషన్, ఆర్థిక శాఖకు పంపించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఏజెన్సీ ఏరియాలో సివిల్ సూట్ల్స్ కేసులను శనివారం విచారణ జరపడం జరుగుతుందని, పాత ఏజెన్సీ కేసులను ఆర్డీవో, సబ్ కలెక్టర్ పరిధిలో విచారణకు పంపడం జరుగుతుందని, ఇది ఒక ఆదిలాబాద్ జిల్లాకి పరిమితం ఉందన్నారు. జైలు, ఆబ్కారీ, డ్రగ్ లకు సంబంధించి లోక్ అదాలత్ పెండింగ్ కెసులను పర్యవేక్షిస్తూ, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం జల్ సంచాయి జన్ బాగిదరి విభాగంలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్నందుకు గాను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, ఎస్పీ, అధికారులు కలెక్టర్ ను సన్మానించారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు వివేక్ కుమార్, లక్ష్మి కుమారి, సి ఏం రాజ్యలక్ష్మి, డి.హుస్సేన్, మౌనిక, పోలీస్, జైలు, అబ్కారీ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి రద్దు.. కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్నేపథ్యంలో, వచ్చే సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం చేపట్టబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా పునఃప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల వెంకటేశంను గెలిపించండి

**ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ, మహా :** మండల పరిధిలోని వేముల కొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏర్పుల వెంకటేశమును భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం వేములకొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపించినట్లయితే వేములకొండ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఏర్పుల వెంకటేశును అభినందించారు ఈ కార్యక్రమంలో నీరజారెడ్డి పులి పలుపూల రాములు రసూల్ ఎలగందుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల క్రీడలు



**నిర్మల్ మహా :** దివ్యాంగులకు అన్ని రంగాలలో ప్రోత్సాహకం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం, సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. దివ్యాంగులను అన్నిరంగాల్లో ప్రోత్సాహపరిచి సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గతంలో ఎంతోమంది దివ్యాంగులు పట్టుదలతో శ్రమించి వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. ఇటీవలి అందుల క్రికెట్ ప్రపంచ కప్ భారత జట్టు గెలుచుకుందని ఉదాహరించారు. దివ్యాంగులంతా క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని చెప్పారు. క్రీడల వల్ల ఉల్లాసం కలుగుతుందని వివరించారు. దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పకుండా డిఆర్ సి సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుంటూ, తగు చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగులు తమ నైపుణ్యాలు పెంచుకొని, వివిధ రంగాలలో ప్రగతి సాధించాలని సూచించారు. జెండా ఊపి దివ్యాంగుల పరుగు పందెపు పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొన్న వారిని అభినందించారు. దివ్యాంగులతో కలిసి చెస్, క్యారం బోర్డు ఆడారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, సంక్షేమ శాఖ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**నిర్మల్ మహా :** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రేపటి నుండి రెండవ విడత నామినేషన్ ప్రక్రియ

**ఎన్నికల సంఘం ఆదేశాలను తూ. చా తప్పకుండా పాటించాలి...జిల్లా కలెక్టర్**

యాదాద్రి భువనగిరి (నవంబర్ 29 మహా పత్రిక) సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే రెండవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు.. భువనగిరి,బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్న పేట మండలాలకు సంబంధించిన 150 గ్రామపంచాయతీలు, 1332 వార్డులకు జరిగే రెండవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటుమూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని తెలిపారు.



## టంగుటూరు గ్రామ సర్పంచ్ గా మారుజోడు సిద్దేశ్వర్ ను గెలిపించండి

**ఆర్.జనార్ధన్,జిల్లా కార్యదర్శి, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ**

**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామ సర్పంచ్ గా సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మారుజోడు సిద్దేశ్వర్ ను,అలాగే మందనపల్ల, కొలనుపాక, శారాజీపేట గ్రామాలలో వార్డ్ సభ్యులను గెలిపించాలని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ కోరారు. శనివారం నామినేషన్ ల చివరి రోజున శారాజీపేట లో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కామ్రేడ్ సిద్దేశ్వర్ నామినేషన్ వేశారు ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,ప్రజలను మభ్యపెట్టి,అనేక ఆశలకు,ప్రలోభాలకు గురి చేసి ,హంగూ ఆర్భాటంతో హల్చల్ చేస్తూ గెలువలని చూస్తున్నారని,ప్రజలు వీరి ఆశలకు గురి కావద్దని ,తాత్కాలిక ప్రయోజనాలకు ప్రాదాన్యత ఇవ్వకుండా ఎలాంటి మోసాలకు,అవినీతి, అక్రమాలకు పాల్పడని,గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేసే సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి అయినట్టి మారుజోడు సిద్దేశ్వర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,ఆర్.సీత, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు,యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్, కొత్తపేట వీరమల్లు, కల్లెపు చంద్రయ్య,నల్ల నర్సింగరావు ,వడ్లకొండ బాలరాజు, మారుజోడు కుమార్,పెండ్యాల శ్రీను, బత్తుల రాజిరెడ్డి,కల్లెపు నర్సింహులుతదితరులు పాల్గొన్నారు. టంగుటూరు,కొలనుపాక, మందనపల్లి,శారాజీపేట గ్రామాలలో కల్లెపు మధు, గాజరాజ మధు ,నల్ల అనురాధ, ఇక్కిరి సత్తెమ్మ, ఇక్కిరి సంపత్, పద్మ శశిరేఖ,తమ్మడి అంజయ్య, మామిడాల బాల మల్లేష్, పైసా సంతోష,మామిడాల ప్రవీణ్, అయిల యాకయ్య లు వార్డ్ సభ్యులుగా నామినేషన్ వేశారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవార్చుకోవాలి

**చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్**
**ఘనంగా మహేందర్ యాదవ్ 18వ పడిపూజ**



**మొయినాబాద్ మహా:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవార్చుకోవాలని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్, ప్రముఖ గురువు ఆదిత్య పరాశ్రీ స్వామిజీలు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డులో గ్రామానికి చెందిన మహేందర్ యాదవ్ గురుస్వామి 18సార్లు అయ్యప్ప మాలధరణ చేసిన సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, పండ్లతో ప్రత్యేక అహషేకం, అలంకరణ చేసి పంచహారతులు ఇచ్చారు. అనంతరం 18 మెట్లపై కర్పూరాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తా అళీస్యప్ప నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా సీఎస్. రంగరాజన్, ప్రముఖ గురువు ఆదిత్య పరాశ్రీ స్వామిజీలు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష అనేది ఎంతో పవిత్రమైనదని చెప్పారు. హిందువులను ఐక్యం చేసేందుకు ఈ దీక్ష ఎంతో దోహదపడుతుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా సాగే ఈ దీక్షకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాకతను అలవార్చుకోవాలని తెలిపారు. అయ్యప్పస్వామి పూజ కార్యక్రమాన్ని నగరంలోని గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన కేశవ్ గురుస్వామి అధ్వర్యంలో జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి గురుస్వామితో పాటు భక్తులు పాల్గొన్నారు.

# శబరిమల పాదయాత్ర దిగ్విజయం

**తిరిగి స్వగ్రామం చేరుకున్న స్వాములు.. అయ్యప్ప స్వాములకు ఘన సన్మానం**



**రంగారెడ్డి జిల్లా మహా:** శబరిమల పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేసిన అయ్యప్ప స్వాములకు, ఘన సన్మానం చేసిన భక్తులు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం సన్నిధాన స్వాములు, కేరళ రాష్ట్రంలోని శబరిమలకు పాదయాత్రగా 36 రోజులలో 1200 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని దిగ్విజయంగా స్వగ్రామానికి తిరిగి వచ్చిన స్వాములు, ముకునూర్ గ్రామానికి చెందిన శీలోజురాము గురుస్వామి, నేర్రపల్లి గ్రామానికి చెందిన రాజు గురుస్వామి, తాళ్లపల్లిగూడ గ్రామానికి చెందిన రంగోలి అరుణ్ కుమార్ (బన్నీ), రాయపోల్ గ్రామం గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానానికి చెందిన మాదాసు రాకేష్ లను, రాయపోల్ ప్రధాన గురుస్వామి, గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం ఇదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేర్రపల్లి, ముకునూర్, తాళ్లపల్లి గూడ, రాయపోల్ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానాల స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### దీక్షా దివస్ ను స్మరించుకుంటూ మరోసారి ఉద్యమ పందాలో

## సర్పంచ్ ఎన్నికలలో అధిక స్థానాలు సాధించాలి



**సబితా ఇంద్రారెడ్డి**

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆనాడు కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చేపట్టినటువంటి నిరాహార దీక్ష స్మరించుకుంటూ జిల్లా కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమమును శనివారం నిర్వహించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ దీక్షా దివస్ ను రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మండల ప్రాంతాలలో మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ దీక్షా దివస్ తో స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ప్రజల ముందుకెళ్లాలన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఆదర్శంగా తీసుకుని సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వ్యక్తి గెలుపుకు కృషి చేయాలన్నారు. తెగించి పోరాడితేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్నారు. ఎన్నో ప్రాణాల బలిదానాలను వృధా పోనీవకుండా మరోసారి ఉద్యమ పందాలో బిఆర్ఎస్ నాయకులు పనిచేయాలన్నారు. జిల్లాలో అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, అంజయ్య యాదవ్, మండల మజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మండల్ పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరిలో దీక్ష దివస్.. దీక్ష దివసు అంటే చరిత్ర మలుపు తిప్పిన రోజు




**భువనగిరి, మహా :** భువనూరు జిల్లా కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాజీ శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సకల జనులను ఏకం చేసి రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావో రేవో అని రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు దీక్ష దివస్ అంటేని చరిత్ర 29 నవంబర్ 2009 కెసిఆర్ చేపట్టిన దీక్ష దివస్ చరిత్ర మలుపు తిప్పిన రోజు అని వారన్నారు రాష్ట్ర కోసం సమర శంఖం పూరించిన రోజని అన్నారు ఒక బక్క పల్చని వాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది అన్నారు ఢిల్లీ కోటలను బద్దలు కొట్టి ఆంధ్రా నాయకులకు కుట్రలను చేదించి తెలంగాణ రాష్ట్రానికి టిఆర్ఎస్ పార్టీ దిక్సూచి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ బూడిద బిక్షమయ్య గొంగిడి సునీత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి సందీప్ రెడ్డి మాజీ జడ్పిటిసిలు పాల్గొన్నారు.



## నామినేషన్ల కోసం బారులు తీరిన అభ్యర్థులు

**రాజేంద్రనగర్, మహా ;** సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ల కోసం శనివారం చివరి రోజు కావడంతో, శంషాబాద్ మండలం పెద్ద తూప్రా, పాలమాకుల, మదనపల్లి, పెద్ద షాపూర్ లో నామినేషన్ల కోసం బారులు తీరిన అభ్యర్థులు. శుక్రవారం అష్టమి కావడంతో శనివారం అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో క్యూ లైన్ లో నిలుచున్నారు.



### నామినేషన్లకు చివరి రోజు కావడంతో

## భారీగా నామినేషన్లు

**రాజేంద్రనగర్, మహా ;** సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ చివరి రోజు కావడంతో శనివారం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తూప్రా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అకేం సుమలత రాజు యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద తూప్రా 9వ వార్డుకు చిటికెల యాదగిరి నామినేషన్ చేశారు. ముచ్చింతల్ బిజెపి బలపరిచిన వ్యక్తి కత్తుల సుభాష్ నామినేషన్ వేశారు. మదనపల్లి పాత తాండాలో నీలా మోహన్ నాయక్, బి కే నాయక్, పాండు నాయక్,సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పెద్ద షాపూర్ లో దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, నామినేషన్లు దాఖలు చేశారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో నార్మల్ డెలివరీలు పెంచాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**బొమ్మలరామారం, మహా:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలని , తదనుగుణంగా గర్భిణులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం బొమ్మలరామారం మండలం మర్యాల పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఆకస్మిక తనిఖీ లో బాగంగా విధులకు హాజరు కానీ ఎం.ఎల్.ఎచ్.పి శ్రావణి కు షోకాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్లె దవాఖానలో సిబ్బంది రెగ్యులర్ గా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీసి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కానీ ఎం.ఎల్.ఎచ్.పి శ్రావణి కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు.సిబ్బంది అందరూ అందుబాటు లో ఉండి వివిధ రకాల సమస్యలు పై ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ఏ. ఎన్.ఎం లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పల్లె దవాఖానలో ఎంత మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని అడిగి రెగ్యులర్ గా చెకప్ కు వస్తున్నారా లేదా చూసుకోవాలని ఆశ వర్క్ లకు తెలిపారు. ఈ నెలలో ఏమైనా డెలివరీలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని సూచించారు.

**పశు అరోగ్య ఉప కేంద్రం తనిఖీ**

అనంతరం మర్యాల గ్రామంలో పశు ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. రోజు ఆసుపత్రికి పశువులను తీసుకొని ఎంత మంది వస్తున్నారని ఆరా తీశారు. టీకాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, ప్రతి మూగ జీవాలకు గ్రామ గ్రామాన సమయానికి టీకాలు వేయాలన్నారు.

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య మృతి

**ఆయన పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి**



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రజాసేవకై జీవితాన్ని అంకితం చేసిన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఎం పార్టీ యాచారం మండల కార్యవర్గ సభ్యుడు బ్రహ్మయ్య శనివారం హఠాత్ మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కామ్రేడ్ బ్రహ్మయ్య మరణం పార్టీకి తీరని లోటు అని, ఆయన స్థానాన్ని ఎవరు సమం చేయలేరని భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. బ్రహ్మయ్య ప్రజాసేవకై ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం ప్రజల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని ధారపోసారని చరిత్రలో బ్రహ్మయ్య ఒక శక్తిగా ప్రజల గుండెల్లో మిగిలిపోతాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి సామెల్, రామచందర్, చంద్రమోహన్, జగదీష్, జగన్, సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, అలంపల్లి జంగయ్య, మండల్ కమిటీ సభ్యుడు పి వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్ తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

**బొమ్మలరామారం, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ స్వీకరణ ప్రకియను జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు... శనివారం మర్యాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న నామినేషన్ లో భాగంగా ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయని, ఈరోజు మొదటివిడత నామినేషన్ లాస్ట్ రోజు ఉందని, కాబట్టి సాయంత్ర 5 గంటల వరకు నామినేషన్ వేయడానికి వచ్చిన వారందని నామినేషన్ వేయించాలన్నారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు, హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అభ్యర్థులకు ఏమైనా సమస్యలు వస్తే వెంటనే వారికి వివరిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ఫారం కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. గ్రాపంచాయతీ ముందు బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

### డా. చింతల రాకేశ్ భవానికి

## శ్రీ భగవాన్ సత్య సాయిబాబా సేవా పురస్కారం

**ప్రొఫెసరును అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. రాధిక**



**రంగారెడ్డి జిల్లా మహా:** శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబా గారి వ జయంతి ఉత్సవమును పురస్కరించుకొని, 2025 సంవత్సరానికి సాహిత్య మరియు సామాజిక సేవా పథక విభాగాల్లో చేసిన కృషిగానుగాను "శ్రీ సత్య సాయి సేవా పురస్కారం " ను కవి,రచయిత,గాయకులు, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవానికి, నిర్వాహకులు మురళీమోహన్ రాజు, డాక్టర్ రాధా కుసుమ, కె.వి కృష్ణకుమారి, మాగంటి ప్రసాద్ బాబు, రామ చంద్ర మరియు కుసుమ ధర్మన్న కళా పీఠం మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్లు సంయుక్తంగా ఈ పురస్కారాన్ని వారి చేతుల మీదుగా పురస్కారం అందించడం జరిగింది.. ఈ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ... ఈ పురస్కారం నకు ఎంపిక చేసిన సెలెక్షన్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాకేష్ భవాని ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం 2024ను అందుకున్నారు. తెలుగు భాషా సాహిత్యాలకు సంబంధించి వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పత్ర సమర్పణలు చేశారు."తెలుగు సినీ గేయ సాహిత్యం సమకాలీన సమాజ చిత్రణ (196070)" అన్న అంశంపై ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి 2020లో డాక్టరేట్ ను పొందడం జరిగింది. ప్రతిష్టాత్మక "తానా" వారి ఆధ్వర్యంలో 21 దేశాలు పాల్గొన్న " ప్రపంచ మహా కవిసమ్మళనం 21"లో భారతదేశం ప్రతినిధిగా నుండి నైజీరియా తెలుగు సంఘం తరపున పాల్గొని ప్రశంసలు పొందారు. తెలుగు భాషా చైతన్య సమితి మరియు తెలంగాణ రచయితల సంఘం లచే 2022 కాళోజీ విశిష్ట పురస్కారం ను , జాతీయస్థాయిలో ఉత్తమ జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు అందజేసే ప్రతిష్ఠాత్మకమైన " క్రిశా ఫౌండేషన్ " ముంబాయి వారి 2022 "కరంవీర" పురస్కారం అందుకున్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఇచ్చే "దళితరత్న2021" పురస్కారాన్ని సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితారానా మరియు గోరేటి వెంకన్న గార్లచే స్వీకరించడం జరిగింది. మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ,గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ సంస్థ వారిచే తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి మరియు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి గార్లచే" విద్యాసేవారత్న2021" పురస్కారం పొందడం జరిగింది. అంతర్జాతీయ సంస్థ అయిన హోలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ వారిచే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎంపవర్మెంట్ పురస్కారం 2022 సంవత్సరానికి గాను ను విద్యారంగంలో చేసిన కృషికి గాను అందుకున్నారు. జాతీయ సేవాపథక రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారిగా ,కేంద్ర ప్రభుత్వం వారిచే కోవిడ్ సమయంలో జిల్లా నోడల్ అధికారిగా నియమించబడి కోవిడ్ వారియర్ గా పనిచేసి అధికారుల ప్రశంసలు పొందారు. రంగారెడ్డి జిల్లా నెహ్రూయువ కేంద్ర కమిటీలో సలహా సభ్యునిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా రాకేశ్ భవానిని, వైస్ ప్రిన్సిపల్ డా.సురేశ్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ఫ్లెక్సిబుల్ ఆఫీస్‌లకు డిమాండ్: కారణం ఇదే!

దేశంలో ఆఫీసు స్పేస్ శరవేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం 8 ప్రధాన నగరాలలో ఆఫీసు స్పేస్ స్టాక్ 100 కోట్ల చ.అ.లను దాటింది. ఒకప్పుడు బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు మాత్రమే పరిమితమైన ఇండియా.. నేడు గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ)లకు ప్రధాన కేంద్రంగా మారింది. ప్రతిభ, నైపుణ్యం కలిగిన కార్మికులు, తక్కువ జీవన వ్యయం, అందుబాటులో స్థిరాస్తి ధరలు, ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాలు కారణంగా బహుళ జాతి సంస్థలు జీసీసీల ఏర్పాటుకు ఇండియాను ఎంచుకుంటున్నాయి. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్(రీట్స్)విస్తరణ, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు(జీసీసీ), ఫ్లెక్సిబుల్ ఆఫీస్‌లకు ప్రాధాన్యత పెరుగుతుండటమే ఈ డిమాండ్‌కు కారణం.

**కాస్త తడబడి..**

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో సప్లయి చెయిన్‌లో నష్టాలు, ఇంధన వ్యయాలు, మూలధన ప్రవాహాలను ప్రభావితం చేయడంతో కార్యాలయ విభాగం కాస్త తడబడింది. 2025 క్యూ3లో 1.78 కోట్ల చ.అ. కార్యాలయ స్థల లావాదేవీలు జరిగాయి. వార్షిక ప్రాతిపదికన 6 శాతం క్షీణించినప్పటికీ.. 2024 క్యూ3తో పోలిస్తే అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. బెంగళూరు, ఎన్‌సీఆర్, ముంబై లావాదేవీలలో సగం వాటాలను కలిగి ఉన్నాయి. 42 లక్షల చ.అ.లతో బెంగళూరు ముందంజలో ఉంది. ఈ త్రైమాసికంలో హైదరాబాద్, చెన్నైలు వ్యాల్యూమ్ వృద్ధిలో అత్యధిక వాటాలను కలిగి ఉన్నాయి.






సెమీకండక్టర్

## ల్యాబ్ కోసం రూ.4,500 కోట్లు

దేశంలోని ప్రభుత్వ రంగ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్ అయిన సెమీకండక్టర్ ల్యాబొరేటరీ (ఎస్‌సీఎల్)ను వచ్చే మూడేళ్లలో పూర్తిగా ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.4,500 కోట్లు వెచ్చించనుంది. ఈమేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మైటీ) ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్త సంస్థ అయిన ఎస్‌సీఎల్ ప్రస్తుతం అప్లికేషన్ స్పెసిఫిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు (ASICs), ఆప్టో ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఎంఈఎంఎస్ పరికరాలకు ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ అందిస్తోంది. ఈ సదుపాయం దేశంలోని ఏకైక ఇంటిగ్రేటెడ్ డివైస్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. 'రూ.76,000 కోట్ల ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో భాగంగా ఈ రూ.4,500 కోట్ల పెట్టుబడి తోడ్పడుతుంది. ఎస్‌సీఎల్ ఉత్పత్తిని మూడేళ్లలో 100 రెట్లు పెంచాలి' అని మంత్రి అన్నారు. ప్లాంట్ విస్తరణ కోసం 25 ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్రం పంజాబ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. 'పంజాబ్ ప్రభుత్వం ఎంత త్వరగా భూమి కేటాయిస్తే అంత త్వరగా ఎస్‌సీఎల్ విస్తరణ పూర్తవుతుంది. ఆధునీకరణ పనుల కోసం ఇప్పటికే టెండర్లు జారీ చేశాం' అని మంత్రి అన్నారు. ప్రస్తుతం 180 నానోమీటర్ నోడ్‌లో చిప్‌లు తయారు చేస్తున్న ఎస్‌సీఎల్‌ను స్టార్టప్‌లకు 'టేప్ అవుట్ ఫెసిలిటీ'గా మార్చనున్నారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుపై రూ.91 లక్షల జరిమానా..




బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్‌లోని కొన్ని నిబంధనలు, కస్టమర్ గుర్తింపు (కేవైసీ) నియమాలు, ఇతర నియంత్రణ ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఆర్‌బీఐ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుపై చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.91 లక్షల జరిమానా విధించింది. ఈమేరకు ఆర్‌బీఐ ఇటీవల ప్రకటన విడుదల చేసింది. మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు ఆర్థిక కార్యకలాపాలపై నిర్వహించిన తనిఖీలో ఈ లోపాలు బయటపడ్డాయని ఆర్‌బీఐ తెలిపింది. ఒకే రుణ విభాగంలో బహుళ బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను అనుసరించినట్లు గుర్తించామని పేర్కొంది. ఆర్‌బీఐ గమనించిన కొన్ని అంశాలు కింది విధంగా ఉన్నాయి. కస్టమర్ల కేవైసీ ధ్రువీకరణను ఔట్‌సోర్సింగ్ ఏజెంట్లకు అప్పగించడం. బ్యాంకు పూర్తి యాజమాన్యంలోని ఒక అనుబంధ సంస్థ బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ సెక్షన్ 6 కింద అనుమతి లేని వ్యాపార కార్యకలాపాలు చేపట్టడం. ఔట్‌సోర్సింగ్ రిస్క్ మేనేజ్‌మెంట్ మార్గదర్శకాలు, ప్రవర్తనా నియమావళిలోని కొన్ని నిబంధనలను పాటించకపోవడం.

# నిఖిల్ కామత్ పాడ్‌కాస్ట్‌లో మస్క్

జెరోధా కోఫౌండర్ 'నిఖిల్ కామత్' నిర్వహించే పాడ్‌కాస్ట్‌లో ఇప్పటివరకు.. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని, బయోటెక్ మార్గదర్శకుడు కిరణ్ మజుందార్‌షా, బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్, పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా మొదలైనవారు పాల్గొన్నారు. అయితే ఇప్పుడు తాజాగా.. తన పాడ్‌కాస్ట్‌లో ప్రపంచ కుబేరుడు 'ఎలాన్ మస్క్' పాల్గొన్నట్లు, దీనికి సంబంధించిన చిన్న వీడియో షేర్ చేశారు. నిఖిల్ కామత్ షేర్ చేసిన చిన్న వీడియోలో.. వీరిరువురు (ఎలాన్ మస్క్, నిఖిల్ కామత్) ఉండటం చూడవచ్చు. వీడియో షేర్ చేస్తూ.. దీనికి క్యాప్షన్ ఇవ్వండి.. అని ఆయన అన్నారు. కేవలం 39 సెకన్ల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నిఖిల్ కామత్ షేర్ చేసిన ఈ వీడియో నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది. కొందరు దీనిని ఏఐ వీడియో అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇది ఏఐ వీడియోనా?, కాదా? అని తెలుసుకోవడానికి పూర్తి ఎపిసోడ్ రిలీజ్ అయితే గానీ ఖచ్చితంగా చెప్పడం కష్టమే!.





ప్రపంచం పేదరికంలో ఉన్నా..

## మీరు ధనవంతులు కావచ్చు: కియోసాకి

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. పెట్టుబడికి సంబంధించిన అనేక విషయాలను వెల్లడించే రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి, తాజాగా ఒక ట్వీట్ చేసారు. ఇందులో ''ప్రపంచం పేదరికంలో ఉన్నప్పుడు మీరు ధనవంతులు కావచ్చు'' అని వెల్లడించారు. ''జపాన్ క్యారీ ట్రేడ్ ముగిసింది. బబుల్ మార్కెట్లు తగ్గబోతున్నాయి. నా మంత్రానికి కట్టుబడి.. బంగారం, వెండి, బిట్‌కాయిన్ & ఎథెరియం కొనండి. గ్లోబల్ మార్కెట్స్ కుప్పకూలిపోతున్నప్పుడు ఎలా ధనవంతులు కావాలో నేను రాబోయే ట్వీట్‌లలో వెల్లడిస్తాను. అవును: ప్రపంచం పేదరికంలో ఉన్నప్పుడు మీరు ధనవంతులు కావచ్చు. జాగ్రత్త వహించండి.'' అని రాబర్ట్ కియోసాకి తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. కియోసాకి ప్రకారం.. తక్కువ వడ్డీకి అప్పు తీసుకుని ప్రపంచ మార్కెట్లలో పెట్టుబడి పెట్టే.. జపాన్ క్యారీ ట్రేడ్ ఇప్పుడు పనిచేయడం తగ్గిపోతోంది. దీని ప్రభావంగా ప్రపంచ స్టాక్ మార్కెట్లు పడుతుందని, బంగారం, వెండి వంటివాటితో పెట్టుబడి పెట్టండి. స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం ఏర్పడినా.. ప్రపంచం పేదరికంలో ఉన్నా.., మీరు తప్పకుండా ధనవంతులు అవుతారు.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

## క్యాబ్ డ్రైవర్ ఖాతాలో రూ.331 కోట్లు



ఉదయపూర్ తాజ్ ఆరావళి రిసార్ట్‌లో ఒక పెళ్లి వేడుకు అత్యంత విలాసవంతంగా జరిగింది. గత ఏడాది నవంబరులో జరిగిన ఈ డెస్టినేషన్ వివాహానికి సంబంధించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) ఆరా తీసింది. ఈ సందర్భంగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఒక సాధారణ రాపిడో డ్రైవర్ ఖాతాలో రికార్డు స్థాయిలో నిధులు చేరినట్లు ఈడీ గుర్తించింది. ఈడీ దర్యాప్తులో ఈ షాకింగ్ మనీ ట్రయల్ వెలుగు చూసింది వధూవరులతో గానీ, వార బంధువులతో గానీ ర్యాపిడో డ్రైవర్‌కు ఎలాంటి సంబంధం లేకుండానే ఈ ఖాతా నుంచి ఉదయ్‌పూర్ పెళ్లి కోసం రూ. 1 కోటికి మంచి ఖర్చు చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. గుజరాత్ యువ రాజకీయ నాయకుడు ఆదిత్య జులాకు సంబంధించిన వివాహంగా భావిస్తున్నారు. ఈ విలాసవంతమైన వివాహానికి నిధుల మూలం తీవ్రమైన ప్రశ్నలకు దారితీసింది. దీంతో ఏకంగా రూ. 331 కోట్లకు పైగా డిపాజిట్లు రాపిడో డ్రైవర్ ఖాతా ద్వారా జరిగినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. 1xBet అక్రమ బెట్టింగ్ రాకెట్ దర్యాప్తులో భాగంగా ఇది వెలుగులోకి వచ్చింది. ర్యాపిడో డ్రైవర్ ఖాతానుంచి అన్ని కోట్లు ఎలా? ఆగస్టు 2024 నుంచి ఏప్రిల్ 2025 మధ్య కాలంలో రాపిడో డ్రైవర్ ఖాతాలోకి రూ. 331.36 కోట్లు డిపాజిట్ అయ్యాయి. అధికారులు చెబుతున్న దాని ప్రకారం, ఈ ఖాతా ఒక మ్యూల్ ఖాతా ద్వారా ఈ మోసం జరిగింది.

**మ్యూల్ ఖాతా అంటే ఏంటి?**

మ్యూల్ అకౌంట్ అనేది నేరస్థులు అక్రమ నిధులను స్వీకరించడానికి, బదిలీ చేయడానికి లేదా మనీ లాండరింగ్ చేయడానికి ఉపయోగించే బ్యాంక్ ఖాతా. ఖాతా నుండి డబ్బును వేరే వేరే అనుమానాస్పద ఖాతాలకుబదిలీ చేయడానికి మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తారు.దీని వలన అధికారులు నిధుల వాస్తవ మూలాన్ని గుర్తించడం కష్టమవుతుంది. ఖాతాదారులను తెలిసి లేదా తెలియకుండా కూడా ఈ బదిలీలు జరిగిపోతాయి. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాల విచారణ సందర్భంగా ఈ మ్యూల్ ఖాతాను ఈడీ కనిపెట్టింది. ఈ లావాదేవీల అసలు మూలాలపై ఈడీ ఆరా తీస్తోంది.డిపాజిట్ల పరిమాణాన్ని దాచడానికే థర్డ్ పార్టీ ఖాతాలాను వాడారని ఈడీ భావిస్తోంది. డిపాజిట్ల పరిమాణం మరియు డ్రైవర్ ఖాతాను యాదృచ్ఛికంగా దుర్వినియోగం చేయడం అధికారులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలాంటి మ్యూల్ ఖాతాలను హైఎండ్ వేడుకలు , అనుమానాస్పద ఖరీదైన కార్యక్రమాలకు ఎలా ఎక్కువగా ఉపయోగించబడుతుందో, అనుమానం లేని వ్యక్తులను అక్రమ కార్యకలాపాల కోసం ఎలా వాడుకుంటారు అనేది ఇదొక ఉదాహరణగా నిలుస్తోంది.

**అధికారుల హెచ్చరిక**

ఇటీవలికాలంలోఇలాంటి ధోరణులు సర్వసాధారమవుతున్నాయని ఈడీ సీనియర్ అధికారి ఒకరు హెచ్చరించారు. అయితే ఇలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడిన వారికి , వారికి సహకరించేవారికి చట్టపరంగా తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటానికి బ్యాంకు వినియోగదారులు పాటించాల్సిన సూచనలను ఈడీ జారీ చేసింది.

### ఇలా జాగ్రత్తపడండి!

బ్యాంక్ ఖాతా వివరాలు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డులు, UPI లేదా నెట్-బ్యాంకింగ్ యాక్సెస్‌ను ఎప్పుడూ ఇతరులతో పంచుకోవద్దు. తెలియని వ్యక్తుల కోసం చెక్కులు లేదా ఆర్థిక పత్రాలపై సంతకం చేయవద్దు. బ్యాంకు ఖాతా ద్వారా ఏవైనా అసాధారణ డిపాజిట్లు, ఉపసంహరణలు లేదా మీఖాతాను దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించినట్లయితే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలి. మీ బ్యాంకు ఖాతాను వాడుకొని, అందుకు డబ్బును ఆఫర్ చేసే వ్యక్తుల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలి. మీ పేరుతో జారీ అయిన, మీరు వాడని ఫోన్ నెంబర్లను ప్రభుత్వ పోర్టల్ tafcop.sancharsaathi.gov.inలో డీయాక్టివేట్ చేయించుకోవాలి.

# ఢిల్లీ కాలుష్యంపై పార్లమెంట్‌లో చర్చించాలి

**ప్రధాని మోదీ మౌనం అనుమానాస్పదం.. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో తీవ్రరూపం దాల్చిన వాయు కాలుష్యంపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చకు పెట్టాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఆరోగ్య అత్యవసర పరిస్థితి ప్రకటించకుండా ప్రధాని మోదీ మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు వెంటనే కఠినమైన, ఆచరణ సాధ్యమైన ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. ఇంత తీవ్రమైన సమస్యపై మోదీ ప్రభుత్వం స్పందించకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం తన నివాసంలో తనను కలిసేందుకు వచ్చిన మహిళలతో మాట్లాడారు. అనంతరం ఇందుకు సంబంధించిన వీడియోను రాహుల్ విడుదల చేశారు. 'కాలుష్యం ప్రభావం చిన్నారుల ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోంది. నా వద్దకు వచ్చిన ప్రతి మహిళా కాలుష్యం గురించే ఆందోళన వ్యక్తం చేశారు. ఎదిగే చిన్నారులు విష వాయువులను పీల్చుతున్నారంటూ వారు ఆగ్రహం, ఆందోళన చెందుతున్నారు. మీరెందుకు ఇది అత్యవసర సమస్య అని భావించడం లేదు? బాధ్యతగా ఎందుకు తీసుకోవడం లేదు?'అంటూ ఆయన ప్రధాని మోదీని ప్రశ్నించారు. 'మన చిన్నారులకు కావాల్సింది స్వచ్ఛమైన గాలి.. సాకులు గానీ, పక్కదారి పట్టించే చర్యలు గానీ కాదు'అని రాహుల్ పేర్కొన్నారు. ఢిల్లీలో జీవించే అత్యంత నిరుపేదల నుంచి అత్యంత ధనికుల వరకు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. కాలుష్యంతో లాభాలను ఆర్జిస్తున్న వారు బాధితుల కంటే శక్తివంతులైన వారు కావడం వల్లే ఈ సమస్య తీవ్ర రూపం దాలుస్తోందంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. కలుషిత గాలిని పీల్చుతూ దేశంలో రోజుకు 500 మంది వరకు చిన్నారులు చనిపోతున్నారని రాహుల్ చెప్పారు. అయినప్పటికీ దీనినో అత్యవసర అంశంగా ప్రభుత్వం భావించడం లేదని నిప్పులు చెరిగారు. బాధితులుగా ఉన్న సామాన్యులకు సంఘటితమైన రాజకీయ శక్తి లేకపోవడం వల్లే సమస్య తీవ్ర రూపం దాలుస్తోందని ఆయన తెలిపారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై చర్చ జరపాల్సిందేనన్నారు. 'గడిచిన 15 ఏళ్లుగా ఢిల్లీలో వాయు నాణ్యత అత్యంత తీవ్ర స్థాయికి పడిపోయింది. వచ్చే పదేళ్లలో మరింత అధ్వానంగా మారనుంది. ఇప్పటికీ స్పందించకుంటే ఇదో విస్ఫోటంలా మారుతుంది'అని ఈ సందర్భంగా ఓ మహిళ రాహుల్‌తో అన్నారు.



# విదేశీ డిగ్రీ వైద్యులపై నిఘా!

**న్యూఢిల్లీ:** రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన పేలుడుపై దర్యాప్తు జరుపుతున్న పోలీసులు విదేశీ డిగ్రీ కలిగిన వైద్యులపై నిఘా సారించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), చైనా నుంచి ఎంబీబీఎస్ డిగ్రీలు పొంది, ఢిల్లీలో ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుల వివరాలను అందించాలంటూ ఢిల్లీ పోలీసులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రులకు నోటీసులు జారీ చేశారు. ఢిల్లీలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి జారీ చేసిన నోటీసులో 'ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుడు దర్యాప్తును దృష్టిలో ఉంచుకుని, పాకిస్తాన్, బంగ్లాదేశ్, యూఏఈ, చైనా నుండి డిగ్రీ పొందిన వైద్యులు మీ ఆసుపత్రిలో ఉంటే, వారి వివరాలను అందించండి. దీనిని అత్యవసరమైనదిగా పరిగణించండి' అని ఆ నోటీసులో పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అల్ ఫలా విశ్వవిద్యాలయంలో తమ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఢిల్లీ పేలుడుకు సంబంధించి విశ్వవిద్యాలయంలోని 30 మంది వైద్యుల వాంగ్మూలాలను నమోదు చేశారు. ఈ వైద్యులను.. ఉమర్ ప్రవర్తన గురించి ప్రశ్నించారు. తోటి వైద్యులు ఉమర్ ప్రవర్తన దురుసుగా ఉండేదని, కొంతమందిని మాత్రమే తన గదిలోకి అనుమతించేవాడని వెల్లడించారు. ఉమర్ ఉపయోగించిన ఫోన్లలో ఒకటి జమ్ముకశ్మీర్ పోలీసుల దగ్గరుంది. దర్యాప్తు సంస్థ ఈ ఫోన్‌లో నాలుగు వీడియోలను కనుగొంది. వాటిలో ఒకటి ఇప్పటికే బహిరంగపరిచారు. అందులో ఉమర్.. జిహాద్‌తో పాటు మానవ బాంబులను సమర్థించాడు. మిగిలిన మూడు వీడియోలు కూడా ఉమర్ చిత్రీకరించనవే. ఒక్కొక్కటి మూడు నుండి ఐదు నిమిషాల వ్యవధితో ఉన్నాయి. ఉమర్ ఫోన్ సాయంతో దర్యాప్తు సంస్థ అతని సహచరులను, నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకూ జైష్‌ఎమొహమ్మద్ ఉగ్రవాద మాడ్యూల్‌తో సంబంధం ఉన్న డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనాయ్, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగే (జమ్ముకశ్మీర్), డాక్టర్ షాహీన్ సయీద్ (ఉత్తరప్రదేశ్)లను అరెస్టు చేశారు.






## అది సరికాదు.. కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్

**చెన్నై:** కేంద్రంపై మరోసారి తమిళనాడు సీఎం స్టాలిన్ విరుచుకుపడ్డారు. తమిళనాడును కేంద్రం మోసం చేస్తోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోందని..కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయంటూ కేంద్రాన్ని స్టాలిన్ నిలదీశారు. రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని గర్వంగా చెప్పుకుంటూ, తమిళనాడు ప్రజల గొంతును బీజేపీ ప్రభుత్వం విస్మరించడం సరైనదేనా? అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. తమిళనాడు డిమాండ్లు, అవసరాలను లేఖలు, వ్యక్తిగత పిటిషన్లు, శాసనసభ తీర్మానాల ద్వారా తీసుకొని వాటిని వినకపోవడం న్యాయం కాదు. అత్యధిక పన్ను ఆదాయాన్ని ఉత్పత్తి చేసే రాష్ట్రమైన తమిళనాడును మోసం చేయడాన్ని మనస్సాక్షి ఉన్న ఎవరూ అంగీకరించరు. మేము తలవంచం. నిటారుగా నడుస్తాం. రాబోయే పార్లమెంటరీ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం.. తమిళనాడు ప్రజా ప్రతినిధులకు సమాధానం చెప్పాలి'' అంటూ స్టాలిన్ డిమాండ్ చేశారు.



# స్పిరిట్ లుక్ కోసమేనా!

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్‌అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని ఆయన కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రీ కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.



# ప్రభాస్ స్పిరిట్‌లో కాజోల్ దేవగణ్?

పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపిక య్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్' లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించి నట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.





# ఆరోజు నాన్న రావడం ఆలస్యం

ఒక్కోసారి అనుకోకుండా అదృష్టం వరిస్తుంది. అలా లక్‌తో హీరోయిన్ అయిన బ్యూటీ కృతీ శెట్టి. ఈ బెంగళూరు బ్యూటీ పుట్టింది మాత్రం ముంబైలో! తండ్రి వ్యాపారవేత్త, తల్లి ఫ్యాషన్ డిజైనర్. కృతీకి నటనపై ఆసక్తి ఉండటంతో తొలి ప్రయత్నంగా వాణిజ్య ప్రకటనల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. అదే ఈమెను హీరోయిన్‌ను చేసింది.

**ఉప్పెనతో హీరోయిన్‌గా**

17 ఏళ్ల వయసులో ఉప్పెన మూవీతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా సూపర్ హిట్ కావడంతో వరుస అవకాశాలు వచ్చాయి. అలా శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు, మాచర్ల నియోజకవర్గం, ది వారియర్, కస్టడీ వంటి పలు చిత్రాల్లో నటించింది. వీటిలో ఒకటీరెండు సినిమాలు మాత్రమే హిట్టవడంతో అమ్మడి క్రేజ్ అమాంతం తగ్గిపోయింది.

**తమిళ సినిమాలు**

దీంతో కేవలం టాలీవుడ్‌నే నమ్ముకోకుండా తమిళ, మలయాళం భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. తాజాగా తమిళంలో జీనీ, వా వాద్దియార్, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రాల్లో నటిస్తోంది. కృతీ కెరీర్‌కు ఈ మూడు సినిమాల ఫలితాలు చాలా కీలకంగా మారనున్నాయి. వా వాద్దియార్‌లో కార్తీతో జత కట్టగా జీనీలో రవిమోహన్ సరసన నటిస్తోంది. లవ్ ఇన్సూరెన్స్‌లో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి నటించింది.

**హీరోయిన్ ఎలా అయ్యానంటే?**

వా వాద్దియార్ త్వరలో రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ఓ భేటీలో పాల్గొన్న కృతీ శెట్టి.. తాను హీరోయిన్ ఎలా అయ్యానన్నది వెల్లడించింది. ఒక వాణిజ్య ప్రకటనలో నటించేందుకు ఆడిషన్స్‌కు వెళ్లానని, అది ముగిసిన తర్వాత తనను తీసుకెళ్లడానికి తండ్రి రావడం ఆలస్యమైందని పేర్కొంది. దీంతో సమీపంలో ఒక స్టూడియో కనిపిస్తే అక్కడికి వెళ్లగా, అక్కడ ఒక చిత్రం కోసం ఆడిషన్స్ జరుగుతున్నాయంది.


**దర్శకుడు ఫోన్ చేసి**

వాళ్లు తనను చూసి సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉందా? అని అడిగారని గుర్తు చేసుకుంది. దీంతో తన తల్లి ఫోన్ నెంబర్ ఇచ్చి వచ్చేశానంది. ఆ తర్వాత దర్శకుడు చిట్టిబాబు ఫోన్ చేసి మాట్లాడారని, అలా తెలుగులో ఉప్పెన మూవీలో హీరోయిన్‌గా నటించానంది. తమిళంలో కార్తీ సరసన, ప్రదీప్ సరసన నటించడం సంతోషంగా ఉందని కృతీ శెట్టి పేర్కొంది.

# ఒక్క డైలాగు లేదు, యాక్షన్ సీన్స్ లేవు

## టీజర్‌తో అమాంతం పెరిగిన అంచనాలు

తమిళ స్టార్ హీరో కార్తీ తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'వా వాతియార్' కి ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ అవుతోంది. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే వినూత్నమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు. కార్తీ ఈసారి పూర్తిస్థాయి పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఇటీవల విడుదల చేసిన స్పెషల్ పోస్టర్‌లో కార్తీ స్టైలిష్ లుక్ మరింత హైప్ క్రియేట్ చేసింది. శుక్రవారం టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా టీజర్ విడుదలైంది. ఆసక్తికర విషయం ఏమిటంటే టీజర్‌లో ఒక్క డైలాగ్ కూడా ఉండదు. కేవలం విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మాత్రమే. అయితే కార్తీ ఎంట్రీ, పోలీస్ ఆఫీసర్‌గా ఆయనకు ఇచ్చిన గ్రాండ్ వెల్‌కమ్, ప్యూర్ ఎలివేషన్ షాట్స్ ప్రేక్షకులను ఫుల్‌గా ఆకట్టుకున్నాయి. టీజర్ మొత్తం కార్తీ క్యారెక్టర్‌పై మిస్టరీని సృష్టిస్తూ, "ఈ హీరో రోల్ ఏంటి?" అనే క్వశ్చన్‌ను ప్రేక్షకుల మనసుల్లో వదిలింది. డిఫరెంట్ ప్రెజెంటేషన్, స్టైలిష్ ట్రీట్‌మెంట్ చూసి ఫ్యాన్స్ "మూవీ స్టోరీ అదిరిపోతుంది" అంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఈ సినిమాలో కృతిశెట్టి కీలకమైన పాత్రలో కనిపించనుంది. టీజర్‌లో ఆమె లుక్ రివీల్ చేయకపోయినా, ఆమె పాత్ర సినిమాకి



ప్రత్యేక ఆకర్షణగా మారనుందనే సమాచారం వస్తోంది.నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రముఖ నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సత్యరాజ్,మధుర్ మిట్టల్,ఆనంద్ రాజ్,రాజ్ కిరణ్,శిల్పా మంజునాథ్,కరుణాకరణ్ ప్రధాన పాత్రలలో ఈ చిత్రం రూపొందుతుండగా సంతోష్ నారాయణన్ సంగీత బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇప్పటికే హైలైట్‌గా నిలుస్తోంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ రాజా ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నాడు. ప్రొడక్షన్ విలువలు కూడా టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. తమిళ వెర్షన్ డిసెంబర్ 5న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ అదే రోజున విడుదల అవుతుందా లేదా అనేది అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. స్టైలిష్ ప్రెజెంటేషన్, మాస్ ఎలిమెంట్స్, మిస్టరీతో కూడిన పోలీస్ డ్రామా కావడంతో 'అన్నగారు వస్తారు'/'వా వాతియార్' సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దిగజారిపోయేలా కనిపిస్తానంటే ఒప్పుకోను

ఊహలు గుసగుసలాడే, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, టచ్ చేసి చూడు.. ఇలా తెలుగులో బోలెడన్ని సినిమాలు చేసింది హీరోయిన్ రాశీఖన్నా.. కానీ, ఈమధ్య తెలుగులో కంటే పరభాషా చిత్రాలతోనే ఎక్కువ బిజీగా ఉంటోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్ అనే ఏకైక మూవీ చేస్తోంది. హిందీలో 120 బహదూర్ మూవీతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించింది.

## అలాంటివాటికి నో..

ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ.. ఒక మెట్టు దిగి చీప్ పాత్రలు చేసే ప్రసక్తే లేదని తెగేసి చెబుతోంది. రాశీ ఖన్నా మాట్లాడుతూ.. దక్షిణాదిన నేను ఎన్నో కమర్షియల్ సినిమాలు చేశాను. ఓ అడుగు ముందుకేసి హిందీలో బలమైన పాత్రల్నే చేయాలనుకున్నాను. కమర్షియల్ సినిమాలు చేయడం ఇష్టమే.. కానీ, దానికి కూడా లిమిట్ ఉంటుంది.

## దిగజారిపోయేలా ఉంటే మాత్రం..

ఒక్కో యాక్టర్‌కు ఒక్కో రకంగా పరిమితులు ఉంటాయి. నావరకు వస్తే నన్ను చీప్‌గా చూపించే పాత్రలు చేసేందుకు నేను ఒప్పుకోను. ఆ పాత్ర నేను పెట్టుకున్న నిబంధనలను దాటడంతోపాటు, అందులో నేను మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తానంటే మాత్రం వెంటనే నో చెప్పేస్తా.. అని రాశీ చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ తెలుగులో చివరగా 'తెలుసు కదా' సినిమాలో మెప్పించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com